# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:40 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | మంగళవారం , అక్టోబర్,06, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


### విజయవాడ దసరా ఉత్సవాలు..

## ఢిల్లీ సీఎంకు ఆహ్వానం



2 లో



# ప్రొద్దుటూరులో 'అమరజీవి జలధార'

### రూ.30,156 కోట్లతో బృహత్ పథకం ప్రారంభించిన చంద్రబాబు, పవన్

- ప్రొద్దుటూరులో 'అమరజీవి జలధార' పనులకు శ్రీకారం
- రూ.30,156 కోట్లతో 27 లక్షల కుటుంబాలకు సురక్షిత తాగునీరు
- రాయలసీమ రైజింగ్‌ను ఎవరూ అడ్డుకోలేరన్న చంద్రబాబు
- గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తామని హామీ
- గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- గొడ్డలి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారన్న సీఎం

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జల్ జీవన్ మిషన్ 2.0లో భాగంగా రూ. 30,156 కోట్ల భారీ వ్యయంతో చేపట్టిన 'అమరజీవి జలధార' పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం ప్రారంభించారు. కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కొత్తపల్లిలో వారు పైలాన్‌ను ఆవిష్కరించి ఈ బృహత్ పథకానికి అంకురార్పణ చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మరో 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు కొత్తగా కుళాయి కనెక్షన్లు అందించనున్నారు. ఇందుకోసం 13,075 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, 77,243 కిలోమీటర్ల పైపులైన్ల విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే రాష్ట్రంలో మొత్తం 3.3 కోట్ల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పటికే 62 లక్షల

మిగతాది 2లో

### బోగస్ ఫారం-7 సమర్పిస్తే కఠిన

## చర్యలు తీసుకోండి

- సీఈవో సుదర్శన్‌రెడ్డి



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:** ఓట్లను తొలగించేందుకు బోగస్ ఫారం -7 పత్రాలు సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం- 7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ తొలగించాలని కోరుతూ ఫారం- 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఫారం-7లపై క్షుణ్ణంగా

మిగతాది 2లో

## ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు



మిగతాది 2లో



### మాజీ మంత్రి కారుమూరిని హైదరాబాద్ జైలు నుంచి విజయవాడ తరలింపు

- మద్యం రవాణా స్కాంలో మాజీ మంత్రి కారుమూరికి సిట్ కస్టడీ
- కుమారుడికి సబ్ కాంట్రాక్టు ఇప్పించి నిధులు స్వాహా చేశారని ఆరోపణలు
- కుమారుడు, కోడలి ఖాతాల్లోకి 85 శాతం నిధులు మళ్లినట్లు గతంలో ఈడీ గుర్తింపు
- ఈ నెల 9 వరకు కారుమూరిని ప్రశ్నించనున్న సిట్ అధికారులు

**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** ఏపీ మద్యం రవాణా కుంభకోణం కేసులో విచారణ వేగవంతమైంది.

మిగతాది 2లో



- పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఇంద్రకీలాద్రిపై

## మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం పూర్తి

- ప్రధాని మోదీ పేరిట పూజలుచేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం
- పవన్ కల్యాణ్ ఆదేశాలతో ఎంపీ లింగమనేని రమేశ్ పూజల నిర్వహణ
- అమ్మవారికి విశిష్టమైన ఖడ్గమాల అర్చన జరపనున్న ఎంపీ
- ప్రధానికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్ష

**ఢిల్లీ,ట్రైనెట్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని విజయవాడ

మిగతాది 2లో



## అమెరికాలో సుప్రియ మృతిపై మంత్రి పొంగులేటి తీవ్ర విచారం

**ఏదులాపురం, ట్రైనెట్ న్యూస్::** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన దారం సుప్రియ (30) మృతి పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె మరణ వార్త గురించి తెలుసుకుని బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుప్రియ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలను వేగవంతం

మిగతాది 2లో

# బొగ్గుగని ప్రతిపాదన వెంటనే వెనక్కు తీసుకోవాలి

- కేటీఆర్

**ములుగు, ట్రైనెట్ న్యూస్:** ప్రఖ్యాత దేవాలయం రామప్పకు సమీపంలో ఓపెన్ కాస్ట్ గని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం పరిసరాల్లో బొగ్గుగని ప్రతిపాదన వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు. లేకపోతే రామప్ప వారసత్వ సంపదకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఈ మాటలు పట్టించుకోకుండా ఆలయానికి హాని చేసే ప్రయత్నాలు చేస్తే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. కాగా ములుగు జిల్లా, వెంకటాపూర్ గ్రామ పరిధిలో ఓపెన్ కాస్ట్‌ఏర్పాటు చేయడానికి సింగరేణి సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ గని ద్వారా దాదాపు 300 మీటర్ల లోతు వరకు తవ్వకాలు జరపాలని నిర్ణయించారు. దీనివల్ల రామప్ప దేవాలయం ప్రత్యేకమైన 'శాండ్‌బాక్స్' (ఇసుక) ఫౌండేషన్‌కు, రామప్ప చెరువు నీటి నిల్వలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని నిపుణులు,



కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ (ఖను) ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సుమారు 5 కిలోమీటర్ల దిగువన ఉండే ఈ మైనింగ్ కారణంగా భూగర్భ జలాల ప్రవాహం మారి, చెరువు నుంచి నీరు కారే ప్రమాదం ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాదనివేదికలు హెచ్చరించాయి. ఈ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలని కోరుతూ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

## ప్రభుత్వ స్కూళ్లపై లోకేశ్ సమీక్ష..

- అధికారులకు కీలక ఆదేశాలు!
- ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం
- 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం
- ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన



**అమరావతి, ట్రైనెట్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.

మిగతాది 2లో

# ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు

- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం
- గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
- పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి
- ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, త్రినెట్ న్యూస్:**"యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొడవలకు, పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఈ నేల రూపురేఖలను అభివృద్ధి పథంలో మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.30,156 కోట్ల విలువైన 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఈ బృహత్తర తాగునీటి పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని పవన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3.27 కోట్ల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో 24,601 ఆవాసాల్లో 50,315 పనులను ఈ పథకం కింద చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'హర్ ఘర్ జల్ – జలజీవన్ మిషన్'కు 2019–24 మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వం తూట్లు పొడిచింది. రూ.26,000 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపి, ఐదేళ్లలో కేవలం రూ.2,700 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ప్రజల తాగునీటి కష్టాలను ఏమాత్రం పట్టించుకోలేదు" అని దుయ్యబట్టారు. 2024లో ఈ పథకం ముగిసిపోవాల్సిన తరుణంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు సి.ఆర్. పాటిల్, నిర్మలా సీతారామన్‌లను కలిసి విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. వారి సహకారంతో ఈ పథకాన్ని 2028 వరకు పొడిగించుకుని, పనులను వేగవంతం చేశామని తెలిపారు. "గత ప్రభుత్వం ఖర్చు చేయగా మిగిలిన పనులతో పాటు, ఇప్పటికే మేము రూ.4,500 కోట్ల విలువైన పనులను పూర్తి చేశాం. మీరు మాపై ఉంచిన నమ్మకమే మాకు శ్రీరామరక్ష" అని పవన్ పేర్కొన్నారు. తమది కక్షసాధింపుల ప్రభుత్వం కాదని, ప్రజాభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుందని పవన్ స్పష్టం చేశారు. "దశాబ్దాలుగా తాగునీటి సమస్యతో అల్లాడుతున్న పులివెందుల నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పథకాలకు రూ.280 కోట్లు కేటాయించి 7 మండలాల్లోని 299 గ్రామాలకు నీరందిస్తున్నాం. అలాగే, వైసీపీ ఎంపీ ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, పాడేరు నియోజకవర్గాల్లో రూ.2,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. మాకు పార్టీలు కాదు, ప్రజల సమస్యలే ముఖ్యం" అని ఉద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి మద్దతిచ్చారనే కారణంతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని తాళ్లమాపురం గ్రామ ప్రజలను నాటి శాసనసభ్యుడు తీవ్రంగా అవమానించారని, వారి వినతిపత్రాన్ని కళ్లెదుటే నలిపి పడేశారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాల అభివృద్ధి కోసం తక్షణమే రూ.3.5 కోట్లతో సీసీ రోడ్లు, తాగునీటి పథకాలను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మౌలిక వసతులను కల్పిస్తున్నామని గణాంకాలతో వివరించారు. "రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2024 వరకు నిర్మించిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్ల సామర్థ్యానికి అదనంగా 50 శాతం నుంచి 175 శాతం వరకు కేవలం ఈ ఐదేళ్లలోనే నిర్మించబోతున్నాం" అని తెలిపారు.

## మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం పూర్తి

మొదటి పేజీ తరువాయి

ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 7వ తేదీన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రధాని మోదీ పేరిట ఈ పూజా కార్యక్రమాలను చేపట్టనున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ ఈ పూజలను నిర్వహిస్తున్నారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రధాని మోదీ ప్రజా ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుంచి 2014లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, 25 ఏళ్లుగా తన సేవలను దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని, ప్రధాని మోదీకి అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు లభించాలని, ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ఈ పూజలు జరపనున్నారు. దేశాన్ని 'వికసిత్ భారత్' లక్ష్యం వైపు నడిపిస్తున్న ఆయన నాయకత్వం మరింత బలోపేతం కావాలన్నది ఈ పూజల ముఖ్య ఉద్దేశం.

ఈ సందర్భంగా అక్టోబర్ 7వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారి అంతరాలయంలో అత్యంత విశిష్టమైన 'ఖడ్గమాల అర్చన'ను ప్రధాని పేరిట జరపనున్నారు. జగద్గురువు ఆది శంకరాచార్యులు ఇంద్రకీలాద్రిపై ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి ఖడ్గమాల స్తోత్రంతో పూజలు నిర్వహిస్తే అమ్మవారి అనుగ్రహంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, రక్షణ, శాంతి, సంకల్పసిద్ధి కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.ప్రధాని మోదీ నిరంతర దేశ సేవకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయన నాయకత్వంలో భారతదేశం మరింత సుసంపన్నమైన, ఆత్మనిర్భర దేశంగా ఎదగాలన్న సంకల్పంతో ఎంపీ లింగమనేని రమేశ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పూజల ద్వారా ప్రధానికి సంపూర్ణ ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు లభించాలని ఆకాంక్షించారు.

## మాజీ మంత్రి కారుమూరిని హైదరాబాద్ జైలు నుంచి విజయవాడ తరలింపు

మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. హైదరాబాద్ జైలులో ఉన్న ఆయన్ను సోమవారం విజయవాడకు తరలించారు.విజయవాడలో వైద్య పరీక్షలు పూర్తి చేసిన అనంతరం, ఈ నెల 9వ తేదీ వరకు జైలులో ఆయనను ప్రశ్నించనున్నారు. ఈ కుంభకోణానికి సంబంధించి మరిన్ని కీలక వివరాలు రాబట్టడమే లక్ష్యంగా సిట్ అధికారులు కారుమూరిని కస్టడీలోకి తీసుకున్నారు.ఈ కేసుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దర్యాప్తు చేపట్టింది. మంత్రిగా తన అధికారాన్ని దుర్వినియోగం చేసి కారుమూరి నాగేశ్వరరావు, మద్యం రవాణా సబ్ కాంట్రాక్టును తన కుమారుడు కారుమూరి సునీల్‌కు ఇప్పించారని ఈడీ తన దర్యాప్తులో గుర్తించింది. దీనికోసం 'సుదర్శన్ కన్‌స్ట్రక్షన్స్' అనే ఒక ముసుగు సంస్థను ఏర్పాటు చేసి, 'సిగ్మా లాజిస్టిక్స్'తో ఒప్పందం కుదిర్చింది కూడా నాగేశ్వరరావేనని ఈడీ తేల్చింది.ఈ కుంభకోణం ద్వారా అక్రమంగా సంపాదించిన సొమ్ములో ఏకంగా 85 శాతం ఆయన కుమారుడు సునీల్, కోడలు కీర్తి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ అయినట్లు ఈడీ ఆధారాలు సేకరించినట్టు తెలుస్తోంది. ఈ నిధులను విజయవాడ, తణుకు నియోజకవర్గాల్లోని కారుమూరి క్యాంపు కార్యాలయాల నిర్వహణ, వాహనాలకు డీజిల్, ఇతర ప్రయాణ ఖర్చులకు వినియోగించినట్లు కూడా గుర్తించింది. ఈడీ దర్యాప్తులో వెల్లడైన అంశాలపై మరింత లోతుగా విచారణ జరిపేందుకు సిట్ అధికారులు ఇప్పుడు కారుమూరిని ప్రశ్నించనున్నారు.

## అమెరికాలో సుప్రియ మృతిపై మంత్రి పొంగులేటి తీవ్ర విచారం

మొదటి పేజీ తరువాయి



చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి సోమవారం సింహాద్రినగర్‌లోని సుప్రియ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారికి ధైర్యం చెప్పారు.ఫోన్‌లో ఓదార్చిన ఎంపీ రఘురాం రెడ్డిఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి ఫోన్ చేసి మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడించగా.. బాధిత కుటుంబాన్ని ఎంపీ ఓదార్చారు. అలాగే, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అమెరికాలోని భారత రాయబార కార్యాలయ ఉన్నతాధికారులను సంప్రదించానని, వీలైనంత త్వరగా మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు రఘురాం రెడ్డి తెలిపారు.

## ప్రొద్దుటూరులో 'అమరజీవి జలధార'



మొదటి పేజీ తరువాయి

కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఉండగా, ఈ కొత్త పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

### రాయలసీమ రైజింగ్.. అభివృద్ధి ఆగదు

ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. రాయలసీమకు 'రప్పారప్పా' రాజకీయం కాదని, అభివృద్ధి, సంక్షేమం కావాలని స్పష్టం చేశారు. రాయలసీమ అభివృద్ధి బుల్లెట్‌లా దూసుకెళ్తుందని, దానిని ఎవరూ ఆపలేరని అన్నారు. రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేసి సీమ దశ, దిశ మారుస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో శత్రు దేశాలను చీల్చిచెండాడే ఫైటర్ జెట్లు 'మేడ్ ఇన్ రాయలసీమ' అని చెప్పుకునే రోజులు వస్తాయని, ఇక్కడ పండే ఫలాలు 'రాయలసీమ బ్రాండ్'తో ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న గోదావరి పుష్కరాల లోపే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు.

### గొడ్డలి పార్టీపై తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు గొడ్డలి పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. వివేకా హత్య కేసు నుంచి మద్యం కుంభకోణం వరకు అన్ని వేళ్లూ ఆ పార్టీ అధినేత వైపే చూపిస్తున్నాయని ఆరోపించారు. కుట్రలు, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ సిద్ధాంతమని, వారి డీఎన్ఏలోనే నేరాలు చేసి ఇతరులపై నెట్టేయడం ఉందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా కోరడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానిక సంస్థల్లోనూ కూటమి అధికారంలో ఉంటే 'ట్రిపుల్ ఇంజిన్ సర్కార్'తో అభివృద్ధి వేగవంతం అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్.సవిత, పి.నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి: సీఎం చంద్రబాబు

గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి జలహారతి ఇచ్చే బాధ్యత తమదని ఏపీ సీఎం చంద్రబాబు (జష్టుఅనతీఖుఎఖుఎబ) అన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తిచేస్తామని.. ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో 'జల జీవన్ మిషన్ 2.0– అమరజీవి జలధార' పథకానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మాట్లాడారు.

గోదావరి–కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు

"గోదావరి–కావేరి నదుల అనుసంధానం నా కోరిక. కరవు పరిస్థితుల్లో 200 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి. గోదావరి–కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు. రానున్న రెండేళ్లలో రూ.30వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు తాగునీరు ఇస్తాం. గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి. వైకాపా హయాంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. పాలనలో పవన్‌కల్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. కరవు పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రచించాం. రాయలసీమ దశ, దిశ మార్చిన ప్రభుత్వం ఎన్డీయే. ఈ ప్రాంతానికి రెండేళ్లలో రూ.24వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా హయాంలో రాయలసీమకు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

### అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది

వివేకా హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది. వివేకా హత్యపై జగన్ సమాధానం చెప్పాలి. మద్యం కుంభకోణంలోనూ అన్ని వేళ్లూ ఆయన వైపే చూపిస్తున్నాయి. వైకాపా హయాంలో జరిగిన గ్రూప్–1 అక్రమాలపై జగన్ సమాధానం చెప్పాలి. ఉచిత ఇసుక ప్రజల హక్కు.. అక్రమాలు జరిగితే ఎవరినీ వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.

### కేంద్రం సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి: పవన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని మళ్లీ పొడిగించుకున్నామని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. ఆగిపోయిన కార్యక్రమాన్ని కేంద్ర పెద్దలను సంప్రదించి మళ్లీ పనులు చేసుకుంటున్నామని చెప్పారు. వైకాపా హయాంలో రూ.2700 కోట్లే ఖర్చు చేసి ఏ ప్రాజెక్టూ పూర్తిచేయలేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నీటి కొరత లేని ఉమ్మడి గోదావరిలోనూ రూ.6వేలకోట్లతో జేజేఎం పనులు చేపడతున్నామని వివరించారు. తాగునీటి పథకాల్లో ఫిల్టర్ బెడ్ నిర్వహణ చాలా కీలకమన్నారు. వైకాపా హయాంలో నీటి నిర్వహణ సక్రమంగా జరగక చాలా ఫిల్టర్ బెడ్‌లు దెబ్బతిన్నాయని పవన్ చెప్పారు.

## ప్రభుత్వ స్కూళ్లపై లోకేశ్ సమీక్ష..



మొదటి పేజీ తరువాయి

పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్–స్టార్ పాఠశాలలన్నింటినీ టూ–స్టార్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రస్తుత విద్యా సంవత్సరంలోగా జీరో–స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలన్నింటినీ కనీసం వన్–స్టార్ స్థాయికి చేర్చాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను 4–స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, కనీసం వెయ్యి పాఠశాలలను 5–స్టార్ స్థాయికి చేర్చేలా పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 "లీప్ స్కూళ్లను" అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలో 1,685 వన్–స్టార్... 15,618 టూ–స్టార్... 19,099 త్రీ–స్టార్... 7,172 ఫోర్–స్టార్ పాఠశాలలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలని లోకేశ్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయిలో కంప్యూటర్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అకడమిక్ సంస్కరణలు పూర్తయినందున, ఇకపై అధికారులు, ఉపాధ్యాయులు పూర్తిగా అభ్యసన ఫలితాల మెరుగుదలపైనే దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

### నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) ద్వారా ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ స్కీమ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. నిరుద్యోగ యువతను "నైపుణ్యం పోర్టల్" పరిధిలోకి తీసుకువచ్చి, ఏఐ సాంకేతికత ద్వారా వారికి ఇంటర్వ్యూలు నిర్వహించాలన్నారు. సీడాప్, ఓంక్యాప్‌ల ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణనిచ్చి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మానవ వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా, రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సీఈవో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ఫారం-7 సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి



విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం 7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం 6, ఇతర దరఖాస్తుల్లోనూ ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. మరోవైపు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు బుధవారంతో ముగియనుంది.

## విజయవాడ దసరా ఉత్సవాలు.. ఢిల్లీ సీఎంకు ఆహ్వానం



**ఢిల్లీ,త్రినెట్ న్యూస్:** విజయవా డ ఉత్సవ్ 2.0కు రావాలని ఢిల్లీ సీఎం రేఖా గుప్తాను ఏపీ మంత్రి సత్యకుమార్, ఎంపీ కేశినేని చిన్ని ఆహ్వానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న వారు.. సోమవారం సీఎం రేఖాగుప్తాను కలిశారు. దుర్గామల్లేశ్వర స్వామి శరన్నవరాత్రి, దసరా ఉత్సవాలకు హాజరుకావాలని, నగర సాంస్కృతిక వైభవాన్ని వీక్షించాలని కోరారు. విజయవాడ దసరా ఉత్సవాల విశిష్టతను ఢిల్లీ సీఎంకు వివరించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం , అక్టోబర్,06, 2026
www.trinetnews.com

## తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అద్వైత్ కుమార్ సింగ్



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్,**

అక్టోబర్ 5,: తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను (ఎఫ్ఏసీ) అద్వైత్ కుమార్ సింగ్, ఐఏఎస్ (2013) సోమవారం స్వీకరించారు.

ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో కోఆర్డినేషన్ (కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు అండ్ కేంద్ర ప్రాయోజిత పథకాలు) ప్రత్యేక కార్యదర్శిగా పనిచేస్తున్న అద్వైత్ కుమార్ సింగ్‌కు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ పదవికి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఆర్టీ నెం.1441, సాధారణ పరిపాలన శాఖ ఈనెల 3 వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. రెసిడెంట్ కమిషనర్ బాధ్యతలతో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన సమన్వయ బాధ్యతలను కూడా ఆయన కొనసాగించనున్నారు.

## ప్రొద్దుటూరులో జల్ జీవన్ మిషన్ -- అమరజీవి జలధారల ప్రత్యేక పైలాన్
## రూ. 30,156 కోట్ల తాగు నీటి ప్రాజెక్టుల వివరాలతో అమృత్ నగర్ కూడలిలో ఏర్పాటు



**అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 05:**

రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగు నీటిని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ –– అమరజీవి జలధార ప్రాజెక్టులకి సంబంధించిన ప్రత్యేక పైలాన్ ను ప్రొద్దుటూరు పట్టణంలోని, అమృత్ నగర్ కూడలిలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ కలసి ఆవిష్కరించారు. జల్ జీవన్ మిషన్ -- అమరజీవి జలధార ద్వారా చేపడుతున్న భారీ తాగునీటి ప్రాజెక్టుల వివరాలను ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా ఈ పైలాన్ ను ఏర్పాటు చేశారు. రూ.30,156 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న తాగునీటి సరఫరా, సమగ్ర రక్షిత తాగునీటి పథకాలు, మల్టీ విలేజ్ స్కీమ్స్, గ్రామీణ నీటి మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ప్రధాన ప్రాజెక్టుల వివరాలు ఈ పైలాన్‌లో పొందుపరిచారు. అందులో గండికోట జలాశయం నుంచి అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో నిర్మిస్తున్న ప్రాజెక్టులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9,000 గ్రామాల్లో చేపట్టిన సింగిల్ విలేజ్ స్కీమ్స్, 28 జిల్లాల పరిధిలో చేపట్టిన ప్రాజెక్టుల వివరాలు ప్రజలకు సులభంగా అర్థమయ్యేరీతిలో ఫలకాలపై చెక్కారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు చేర్చాలన్న లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ -- అమరజీవి జలధార పనులను ఎంతో బాధ్యతాయుతంగా ముందుకు తీసుకువెళ్తున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి, స్థానిక శాసన సభ్యులు నంద్యాల వరదరాజులు రెడ్డి, మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకా వెంకటస్వామి సేవలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం
## -మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:**

పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కాకా వెంకటస్వామి జీవితాంతం కృషి చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం రవీంద్ర భారతిలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 97 వ జయంతి వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్ వెంకట్ స్వామి, ఎమ్మెల్యే వినోద్ కుమార్ , ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ వంశీ కృష్ణ , ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, అంజన్ కుమార్ యాదవ్, సాంస్కృతిక శాఖ సెక్రెటరీ వాణి ప్రసాద్ , ఇతర ముఖ్య నేతలు పాల్గొని వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,

కాకా వెంకటస్వామి గా తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ప్రజానాయకులు అని మంత్రి పొన్నం కొనియాడారు.

అణగారిన వర్గాల హక్కుల కోసం పార్లమెంట్ వేదికగా కాకా వెంకటస్వామి

బలంగా గళం వినిపించారని మంత్రి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో ఆత్మీయ సంబంధాలు కొనసాగించిన మహోన్నత వ్యక్తిత్వం కాకాది అని మంత్రి పొన్నం అన్నారు. విద్య ద్వారా పేద, బడుగు వర్గాల పిల్లల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నది కాకా వెంకటస్వామి ప్రధాన ఆశయం అని.. అని ఆయన సేవలు, ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని మంత్రి పేర్కొన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని, ఆయన ఆశయాలను కొనసాగించడమే కాకా వెంకటస్వామి కి మనం అందించే నిజమైన నివాళి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తన కొడుకు వ్యక్తిత్వాన్ని, తన కుటుంబ విలువలను



ఎంతో గొప్పగా తీర్చిదిద్దిన వ్యక్తి వెంకట స్వామి అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నేడు ఆయన మన మధ్య లేకపోయినా,కాకా ఆలోచనలు, ఆశయాలు, చేసిన సేవలు మన మధ్యే ఉన్నాయని మంత్రి పొన్నం చెప్పారు. ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యుల్లో, ఆయనతో కలిసి పనిచేసిన వారిలో, ఆయనను అభిమానించిన ప్రతి ఒక్కరిలో ఆయన జ్ఞాపకాలు సజీవంగా ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. కాకా చూపించిన మార్గంలో మనం ముందుకు సాగుతూ, ఆయన ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని కోరారు.

నేడు రాజకీయాల్లో ఎవరెక్కడ ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా, కాకా సేవలను, ఆయన మంచితనాన్ని, ఆయన ఆలోచనలను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.

కరీంనగర్ జిల్లాల్లో కాకా వెంకట్ స్వామి , చొక్కరావు సత్యనారాయణ రావు హేమాహేమీ లు రాజకీయ ఉద్దండులు ఉన్నారని మంత్రి పొన్నం తెలిపారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు వారి కుమారుడు వివేక్ తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్రం కోసం ఉద్యమించాల్సిన వాటిపై మాకు సలహాలు సూచనలు చేసేవారని గుర్తు చేశారు.

## సీకా, హైదరాబాద్లో "జైలు పరిపాలనలో నాయకత్వం" శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 05, 2026:**

బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ న్యూఢిల్లీ సహకారంతో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (సీకా), హైదరాబాద్ ఆధ్వర్యంలో "జైలు పరిపాలనలో నాయకత్వం" అనే అంశంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం అక్టోబర్ 05 – 09 వరకు నిర్వహించబడుతోంది.

**ఈ శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ జైళ్ల శాఖ**

కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, హర్యానా, జార్ఖండ్, లడఖ్, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 23 మంది జైలు అధికారులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వీరిలో డిప్యూటీ సూపరింటెండెంట్లు, జైలర్లు డిప్యూటీ జైలర్లు ఉన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారులు పాల్గొనడం ద్వారా అనుభవాలను పంచుకోవడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, జైలు పరిపాలనలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలుస్తోంది.

ఈ సందర్భంగా డా. సౌమ్య మిశ్రా (ఐపీఎస్) మాట్లాడుతూ, జైలు పరిపాలనలో భద్రత, క్రమశిక్షణను కాపాడటంతో పాటు ఖైదీల గౌరవం, మానవ హక్కులు మరియు సంక్షేమాన్ని పరిరక్షించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. సమర్థవంతమైన జైలు నాయకుడు దృఢంగా, న్యాయంగా, క్రమశిక్షణతో పాటు మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తూ, సిబ్బందికి సమర్థవంతమైన మార్గనిర్దేశం చేయడంతో పాటు ఖైదీల సంస్కరణ మరియు పునరావాసానికి కృషి చేయాలని ఆమె అన్నారు. జైలు నిర్వహణను మెరుగుపరచడం, జవాబుదారీతనాన్ని పెంపొందించడం కోసం క్రమం తప్పకుండా తనిఖీలు, జైలు పర్యవేక్షణ, మానవ హక్కుల పరిరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం మరియు పర్యవేక్షణ వ్యవస్థలు ఎంతో కీలకమని డా. సౌమ్య మిశ్రా పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా ఖైదీలు, ఇతర బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఖైదీల ఫిర్యాదులను సత్వరం మరియు సమర్థవంతంగా పరిష్కరించే వ్యవస్థ అవసరమని ఆమె తెలిపారు.

ఐదు రోజుల శిక్షణలో అధికారులు చురుకుగా పాల్గొని, తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను తెలుసుకోవాలని డీజీ ప్రోత్సహించారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని తమ తమ జైళ్లలో నాయకత్వం, తనిఖీలు, ఖైదీల సంక్షేమం, ఫిర్యాదుల పరిష్కారం, మానవ హక్కులు మరియు పునరావాసం వంటి అంశాల్లో ఆచరణాత్మకంగా అమలు చేయాలని ఆమె సూచించారు. శిక్షణ ముగింపులో అందుకునే ధ్రువపత్రాల కంటే, శిక్షణ అనంతరం అధికారులు తమ తమ జైళ్లలో తీసుకువచ్చే సానుకూల మార్పులు మరియు మెరుగుదలలే ఈ కార్యక్రమం విజయానికి అసలైన ప్రమాణాలని డా. సౌమ్య మిశ్రా పేర్కొన్నారు.

## సింగరేణి భవన్ ముట్టడించిన కల్వకుంట్ల కవిత
## హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆందోళన

**సీఎండీ వచ్చి చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వాలని డిమాండ్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 05:**

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం తప్పించుకుంటోందని కవిత ఆరోపించారు. డిపెండెంట్ ఉద్యోగాలు కార్మికుల హక్కు అని..



అది మీరు వేసే బిచ్చం కాదని కవిత మండిపడ్డారు. కచ్చితంగా నెలకు రెండు రోజులు మెడికల్ బోర్డు పెట్టాల్సిందేనని కవిత స్పష్టం చేశారు. సింగరేణి లాభాల్లో 35 శాతం బోనస్ ను కార్మికులకు ఇవ్వాల్సిందేనని ఆమె డిమాండ్ చేశారు. అలియాస్ పేర్లు ఉన్న కార్మికులను విజిలెన్స్ పేరుతో వేధించవద్దని కవిత కోరారు. కార్మికులను వేధిస్తూ అక్రమంగా ఉద్యోగాలు తొలగించిన వాళ్లకు మళ్లీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధించి సీఎండీ వచ్చి మాతో చర్చలు జరపాలని కవిత డిమాండ్ చేశారు.

## యూసీఐఎల్ వజ్రోత్సవాలు ఘనంగా
## యురేనియం తవ్వకం, శుద్ధిలో ఆరు దశాబ్దాల ప్రస్థానం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (ట్రైనెట్ న్యూస్):**

అణుశక్తి విభాగం (డీఏఈ) పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలిమిటెడ్(యూసీఐఎల్) వజ్రోత్సవాలను జాదుగూడలోఘనంగా నిర్వహించింది. భారత్‌లో యురేనియంతవ్వకం,శుద్ధిసామర్థ్యాలఅభివృద్ధితో పాటు దేశ అణువిద్యుత్ కార్యక్రమానికి సంస్థ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

ఈ వేడుకలకు అణుశక్తి కమిషన్ ఆర్థిక విభాగ సభ్యురాలు సీమా జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సీనియర్అధికారులు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు, ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, వివిధ రంగాల భాగస్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీమా జైన్ జాదుగూడలోని సీ అండ్ ఆర్అండ్‌డీ విభాగంలో ఏర్పాటు చేసిన టెక్నాలజీ డెమాన్‌స్ట్రేషన్ పైలట్ ప్లాంట్‌ను పరిశీలించారు. జాదుగూడ భూగర్భ గనిలో 815 మీటర్ల లోతులో సాహా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో ప్రతిపాదించిన డార్క్ మ్యాటర్ ల్యాబొరేటరీ నూతన ప్రదేశాన్ని కూడా సందర్శించారు.

ఈ సందర్భంగా సీమా జైన్ మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల శాస్త్రీయ సామర్థ్యం, సంస్థాగత అనుభవం, దేశానికి అంకితభావంతో అందించిన సేవలకు యూసీఐఎల్ వజ్రోత్సవాలు ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. భారత యురేనియం తవ్వకం, శుద్ధి రంగాలకు పునాదులు వేసిన డాక్టర్ హోమీ జహంగీర్ భాభాతోపాటు నాటి మార్గదర్శకులకునివాళలర్పించాల్సినసందర్భమిద న్నారు.సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో తరతరాలుగా యూసీఐఎల్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ దేశ అణుశక్తి కార్యక్రమానికి బలమైన పునాది వేశారని ప్రశంసించారు. భవిష్యత్తులో అణుశక్తి వినియోగాన్ని మరింత విస్తరించాలనే భారత్ లక్ష్యానికి అనుగుణంగా సాంకేతికత, భద్రతా వ్యవస్థలు, మానవ వనరుల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు.

అణుశక్తి విభాగ కార్యదర్శి, అణుశక్తి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అజిత్‌కుమార్ మొహంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అణుశక్తి మిషన్‌లో భారత్ ముందడుగు వేస్తున్న నేపథ్యంలో నిరంతర ఆవిష్కరణలు, సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

జర్నలిస్టులకు ప్రత్యేక అవగాహన సదస్సు

వజ్రోత్సవాల్లో భాగంగా నర్వాపహాడ్ సమాచార కేంద్రంలో తొలిసారిగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మీడియా ప్రతినిధులు శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో సంభాషించి అణుశక్తి, రేడియేషన్ సాంకేతిక వ్యవస్థలపై సమగ్ర అవగాహన పొందారు.

యూసీఐఎల్‌కు చెందిన యురేనియం గనులు, మిల్లింగ్ కేంద్రాలను మీడియా ప్రతినిధులు సందర్శించారు. గనుల కార్యకలాపాలు, ఖనిజ రవాణా, శుద్ధి ప్రక్రియలు, పని ప్రదేశాల్లో అమలు చేస్తున్న సాంకేతిక, భద్రతా విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన డీఏఈ సాంకేతిక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అణుశక్తికి సంబంధించిన పారిశ్రామిక, సామాజిక ప్రయోజనాలతోపాటు డీఏఈ అనుబంధ సంస్థలు అభివృద్ధి చేసిన సాంకేతికతలను ప్రదర్శించారు.

యూసీఐఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కాచం ఆనందరావు మాట్లాడుతూ, వజ్రోత్సవాలు యూసీఐఎల్ కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు. యురేనియం తవ్వకం, శుద్ధిలో నైపుణ్యం, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతోపాటు సాంకేతికత, భద్రత, పర్యావరణ నిర్వహణలో సంస్థ సామర్థ్యాలను నిరంతరం బలోపేతం చేస్తోందని తెలిపారు.

1967లో ఏర్పాటైన యూసీఐఎల్ దేశీయ యురేనియం తవ్వకం, శుద్ధి సామర్థ్యాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల నుంచి ఖనిజ శుద్ధి, సాంకేతిక అభివృద్ధి, వృత్తిపరమైన భద్రత, రేడియేషన్ రక్షణ, పర్యావరణ నిర్వహణ వరకు ప్రత్యేక జాతీయ సామర్థ్యాన్ని నిర్మించింది. దేశ అణువిద్యుత్ కార్యక్రమానికి అవసరమైన కీలక వనరులను అందిస్తూ భవిష్యత్తు దిశగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.

## స్వదేశీ 'ఏఐ విజన్ చిప్' అభివృద్ధికి 130 కోట్ల ఆర్థిక సహకారం
## బిగ్‌ఎండియన్ సెమీకండక్టర్స్‌తో టీడీబీ--డీఎస్‌టీ ఒప్పందం



**'ప్రాజెక్ట్ వీర్‌ఏఐ' ద్వారా నిఘా, రక్షణ, ఆటోమొబైల్, వైద్య రంగాలకు అత్యాధునిక చిప్‌లు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (ట్రైనెట్ న్యూస్):**

దేశీయ సెమీకండక్టర్ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. స్వదేశీ ఏఐ విజన్ సిస్టమ్–ఆన్–చిప్ (రాశీజ) అభివృద్ధి కోసం బెంగళూరుకు చెందిన బిగ్‌ఎండియన్ సెమీకండక్టర్స్‌కు ?130 కోట్ల ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్ర శాస్త్ర--సాంకేతిక విభాగానికి చెందిన టెక్నాలజీ డెవలప్‌మెంట్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది.

రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ (RDI) ఫండ్ కింద ఈ సహాయాన్ని అందించనున్నారు. 'ప్రాజెక్ట్ వీర్‌ఏఐ' పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం ?260 కోట్లు. ప్రస్తుతం టెక్నాలజీ రెడీనెస్ లెవల్--5లో ఉన్న సాంకేతికతను వాణిజ్య వినియోగానికి సిద్ధమైన టీఆర్‌ఎల్--9 స్థాయికి తీసుకెళ్లడం దీని ప్రధాన లక్ష్యం. ఆప్షనల్ కన్వర్టిబుల్ డెట్ విధానంలో ఆర్థిక సహాయం అందించనున్నారు.

**సీసీటీవీ నిఘా వ్యవస్థలకు సురక్షిత చిప్**

కెమెరా ఆధారిత అనువర్తనాల కోసం సురక్షితమైన ఏఐ విజన్ చిప్‌ను స్వదేశీ సాంకేతిక వేదికపై అభివృద్ధి చేయనున్నారు. ముఖ్యంగా సీసీటీవీ, నిఘా వ్యవస్థల అవసరాలకు అనుగుణంగా దీనిని రూపొందిస్తున్నారు. విదేశీ సెమీకండక్టర్లు, సాంకేతిక సరఫరా వ్యవస్థలపై ఆధారపడటాన్ని తగ్గించడం ఈ **ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.**

ఏఐ ప్రాసెసింగ్, స్మార్ట్ ఫీచర్లతోపాటు భద్రత, గోప్యత, కనెక్టివిటీ సామర్థ్యాలను ఈ చిప్‌లో పొందుపరచనున్నారు. ప్రారంభంలో భారత్‌తోపాటు గ్లోబల్ సౌత్ దేశాల నిఘా అవసరాల కోసం అభివృద్ధి చేసి, అనంతరం రక్షణ, ఆటోమొబైల్, పారిశ్రామిక, వైద్య రంగాలకు విస్తరించనున్నారు.

**వాణిజ్య ఉత్పత్తిగా అభివృద్ధి**

భారత్‌లో పెరుగుతున్న వీఎల్ఎస్ఐ డిజైన్, సెమీకండక్టర్ నిపుణుల ప్రతిభను వినియోగించుకొని విస్తృత స్థాయిలో ఉత్పత్తి చేయగల వేదికగా దీనిని తీర్చిదిద్దనున్నారు. సాధారణ ప్రయోజనాల చిప్‌లకు బదులుగా పరిశ్రమల ప్రత్యేక అవసరాలకు అనుగుణమైన చిప్‌ల అభివృద్ధిపై ప్రాజెక్టు దృష్టి సారిస్తుంది.

ఆర్‌డీఐ నిధులతో సాంకేతిక అభివృద్ధి, ధ్రువీకరణ, అనుసంధానం, పరీక్షలు, భారీ స్థాయి ఉత్పత్తికి అవసరమైన కార్యకలాపాలను బిగ్‌ఎండియన్ సెమీకండక్టర్స్ చేపట్టనుంది.

సెమీకండక్టర్లు దాదాపు ప్రతి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు పునాది వంటివని టీడీబీ కార్యదర్శి రాజేశ్ కుమార్ పాఠక్ పేర్కొన్నారు. దేశీయంగా ప్రత్యేక అవసరాలకు ఉపయోగపడే ఏఐ చిప్‌లను అభివృద్ధి చేయడం ద్వారా భారత సాంకేతిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. టీడీబీ అందిస్తున్న సహకారం 'ప్రాజెక్ట్ వీర్‌ఏఐ' అభివృద్ధి, పరీక్షలను వేగవంతం చేసి, చిప్‌ను వాణిజ్య వినియోగానికి సిద్ధం చేసేందుకు దోహదపడుతుందని బిగ్‌ఎండియన్ సెమీకండక్టర్స్ ప్రతినిధులు వెల్లడించారు.

# వినాశకాలే విపరీత బుద్ధిః

ట్రైనెట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం..



“వినాశకాలే విపరీత బుద్ధిః “అన్నది సంస్కృతంలో ప్రసిద్ధి చెందిన ఒక సూక్తి. ఒక వ్యక్తికి లేదా వ్యవస్థకు నాశనం ఏర్పడినప్పుడు, వారి ఆలోచనలు ,నిర్ణయాలు వినాశనానికి దారి తీసే విధంగా మారుతాయని దీని అర్థం.ఈ సామెత మానవ నైజానికి ,అహంకారానికి అద్దం పడుతుంది. మనిషి జీవితంలో ఎప్పుడైనా సరే, వివేకం కోల్పోయి అధర్మ మార్గంలో పయనించడం ప్రారంభించినప్పుడు, అతని పతనం నిర్ధారణ అవుతుంది. కాలం కలిసి రానప్పుడు ఎంతటి పండితుడైనా , బలశాలి అయినా సరే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటాడని మన చరిత్రలు, పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. అప్పుడే కాదు .ఇప్పటి ఆధునిక సమాజంలో కూడా నిత్యజీవితంలో ఇలాంటి ఉదాహరణలు ఎన్నెన్నో.

మనకు ధర్మానికి హిందూ ఇతిహాసాలు ప్రామాణికాలు. రామాయణ మహాభారతాలలో ఈ సూక్తి లేదా సామెతకు ఖచ్చితమైన ఉదాహరణలు ఉన్నాయి .వేద వేదాంగాలు చదివిన రావణాసురుడు గొప్ప శివ భక్తుడు మరియు మహాబలశాలి .కానీ అతనికి నాశనం దగ్గర పడినప్పుడు సీతాపహరణం అనే తప్పుడు నిర్ణయం తీసుకున్నాడు. తమ్ముడైన విభీషణుడు, భార్య మండోదరి ఎంతగా హితవు చెప్పినా వినలేదు అతని బుద్ధి విపరీతంగా మారడం వల్లనే లంకతో పాటు అతను వంశం మొత్తం సర్వనాశనమైంది.

అలాగే దుర్యోధనుడు. శ్రీకృష్ణుడు స్వయంగా రాయబారిగా వచ్చి ,పాండవులకు ఐదు ఊర్లు ఇస్తే చాలు యుద్ధం వద్దు అని శాంతి వచనాలు పలికినా, దుర్యోధనుడు అహంకారంతో సూది మొన మోపినంత భూమి కూడా ఇవ్వనని భీష్మించుకు కూర్చున్నాడు. ఆ విపరీత బుద్ధి కురువంశ నాశనానికి, కురుక్షేత్ర యుద్ధానికి దారితీసింది.

తరువాతి కాలంలో చారిత్రక ఆధారాలను పరిశీలిస్తే అడాల్ఫ్ హిట్లర్ ప్రపంచం మొత్తాన్ని జయించాలి, నియంతగా తానే శాసించాలి అనే అహంకారంతో ఒకే సమయంలో రష్యా తో పాటు అనేక యుద్ధాలు ప్రకటించి, తన సామ్రాజ్యాన్ని నాశనం చేసుకున్నాడు. అతనే కాదు కొందరు రోమన్ చక్రవర్తులు ,ఫ్రెంచ్ విప్లవం నాటి పాలకులు కూడా ప్రజలలో చెలరేగిన తిరుగుబాటు ధోరణిని గమనించకుండా అహంకారంతో వ్యవహరించి ప్రాణాలు కోల్పోయారు.

ఈ సంఘటనలు కేవలం పురాణాలకో, చరిత్రకో మాత్రమే పరిమితం కాలేదు. ఈ ఆధునిక కాలంలో కూడా అత్యాశ మరియు ఆర్థిక మోసాలు విపరీతంగా ప్రబలిపోయాయి. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలని అత్యాశతో చాలామంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడతారు .కష్టపడి సంపాదించిన సొమ్మును షేర్ మార్కెట్ జూదాలలో ,బెట్టింగ్ యాప్ లలో ,నకిలీ స్కీములలో పెట్టి రోడ్డున పడుతున్నారు దీన్ని అంతటికి విపరీతమైన ఆశే కారణం.

ఒకప్పుడు ప్రపంచాన్ని ఏలిన నోకియా, కోడక్ వంటి కంపెనీలు కాలంతో పాటు మారడానికి నిరాకరించాయి .తమకు తిరుగులేదు అనుకున్నాయి .కొత్త సాంకేతికను అందిపుచ్చుకోలేదు .మార్కెట్లో తమ పతనం ప్రారంభమైనా సరే పాత పద్ధతులకే మొండిగా అతుక్కుపోవడం వల్ల చాలా నష్టపోయారు.

వెనకబడి పోయారు.

మరి కొంతమంది వ్యక్తులు క్షణికావేశంలో చేసే తప్పులు లేదా మద్యం డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసపటం వల్ల వారి కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయి. వారి పిల్లలు భ్రష్టుచెందారు. చట్టం, సమాజం, కుటుంబం ఎంతగా హెచ్చరించినా వినకుండా ప్రవర్తించడం వల్ల ఫలితం స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు తెలుస్తున్నది.

మానవ సమాజం అంతా కలిసి చేస్తున్న పెద్ద తప్పు ఏమిటంటే పర్యావరణ నాశనం. గ్లోబల్ వార్మింగ్. కాలుష్యం. వీటివల్ల ఎన్ని అనర్ధాలు జరుగుతున్నాయో మనం కళ్లారా చూస్తున్నాము. మానవుడు స్వార్థంతో చెట్లను నరుకుతూ ,ప్లాస్టిక్ వాడుతూ పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాడు. ఫలితంగా వరదలు, తుఫానుల రూపంలో ప్రకృతి మన77లను హెచ్చరిస్తూ ఉన్నది.

మనిషికి సంపద అధికారం పెరిగినప్పుడు దురహంకారం పెరిగిపోతుంది.ఎదుటివారి మాటలు వారు ఎంత మంచిగా చెప్పినా చెడ్డగానే అనిపిస్తాయి.

ఈ సమస్యలకు ఒక్కటే పరిష్కారం. అదేమిటంటే పర్యావరణాన్ని కాపాడుకోవడం. మనకు కష్టాలు ఎదురైనప్పుడు శాంతంగా వివేకంతో ఆలోచించుకొని వ్యవహరించాలి.

ఎవరైనా మంచి మాటలు చెప్పినప్పుడు మన అహంకారాన్ని పక్కనపెట్టి విని విచక్షణతో నడుచుకోవాలి. ఆవేశం అనర్థహేతువు. కనుక అన్నిటికీ ఆవేశపడకుండా బుద్ధిని సక్రమంగా అదుపులో ఉంచుకొని విచక్షణతో సరైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు మనలను మనం కాపాడుకోగలం. వినాశనాన్ని అరికట్టగలం.

“సర్వేజనా సుఖినోభవంతు.”

శుభోదయం ...శశిబాల

# పోషణ మాసంలో భాగంగా అంగన్వాడీ ఉత్సవం సేవా సంకల్ప కార్యక్రమం



ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:

ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం. 5 నందు పోషణ మాసంలో భాగంగా అంగన్వాడీ ఉత్సవం సేవా సంకల్ప కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు మునగాకు చిరుధాన్యాలు కూరగాయల యొక్క ప్రాముఖ్యతను లబ్ధిదారులకు వివరించడం జరిగింది ఆహారంలో మునగాకు తీసుకోవడం వల్ల ఐరన్ శాతం పెరుగుతుంది మునగాకు తోటకూర చపాతి చిరుధాన్యాలతో జావా తీసుకోవడం వల్ల నిరోధక శక్తి పెరుగుతుందని తల్లులకు గర్భవతులకు బాలింతలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు7 టూ 3 తల్లులు, అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ పాల్గొనడం జరిగింది.

# కోతుల బెడద నుండి కొవ్వూరు రోడ్ ప్రజలను కాపాడండి.

## జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం.

ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:

కాకినాడ రూరల్ ప్రాంతమైన కొవ్వూరు రోడ్డు లో కోతులు గుంపు దాడులతో ప్రజలు నరకం అనుభవిస్తున్నామని, తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని మహిళలు పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం జరిగిన పి జి ఆర్ ఎస్ లో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కు మహిళలు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దంగేటి నాగమణి మాట్లాడుతూ కొవ్వూరు రోడ్లో నివసిస్తున్న ప్రజలపై, పిల్లలపై, రోడ్డున ప్రయాణిస్తున్న వారిపై కోతులు గుంపులు, గుంపులుగా దాడులు చేస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి లోపలికి కూడా వచ్చి వంట సామాన్లను పాడు చేస్తున్నాయని, అందరినీ కరుస్తున్నాయని దీనివలన ఇంజక్షన్ లు కోసం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆమె బాధను వ్యక్తం చేశారు. కోతులు కరవడం వలన కొప్పిశెట్టి చిట్టబ్బాయి (60), మరిణమ్మ లు మరణించారని, మల్లాడి సత్యవతి ఏడు కుట్లుతో ఇబ్బందులు పడుతున్నదని, మూడో తరగతి చదువుకుంటున్న శివనేని దేవి కార్తికేయనను



కోతులుకరవడంతోఇంజెక్షన్లుచేయించుకుంటున్నాడని జాయింట్ కలెక్టర్కు వారు వివరించారు. దీనిపై జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందిస్తూ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ కు సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, జి స్వామి, సూరకాసుల వాణి, కాకర్ల లక్ష్మి, కె భవాని, ముద్దాల చక్రవతి, కాటాడి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం జల విద్యుత్ కేంద్రంలో కీలక ముందడుగు

## తొలి యూనిట్‌లో స్టాటర్ ఏర్పాటు ప్రారంభం

**రోటర్ బిగింపు పనులకూ శ్రీకారం**

**పుష్కరాల నాటికి ఆరు యూనిట్లు సిద్ధం చేయడమే లక్ష్యం**

అమరావతి, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 5:

పోలవరం జల విద్యుత్ కేంద్రం నిర్మాణ పనుల్లో మరో కీలక ముందడుగు పడింది. తొలి యూనిట్‌లో స్టాటర్ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించారు. ఏపీ జెన్కో (హైడల్) విభాగం డైరెక్టర్ సుజయ్‌కుమార్, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్ ) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్ బాబు అంగర , జనరల్ మేనేజర్ ప్రసేన్‌జిత్ మజుందార్, ఏపీ జెన్కో సీఈలు రవీంద్రరెడ్డి, విశ్వేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థలో అత్యంత కీలకమైన స్టాటర్ ఏర్పాటు ప్రారంభం కావడం ద్వారా తొలి యూనిట్ విద్యుత్ ఉత్పత్తికి మరింత చేరువైనట్లయింది. ఇదే సమయంలో రోటర్ బిగింపు పనులు కూడా ప్రారంభమయ్యాయి. పోలవరం జల విద్యుత్ కేంద్రంలో మొత్తం 12 యూనిట్లు నిర్మిస్తున్నారు. ఒక్కో యూనిట్ ద్వారా 80 మెగావాట్ల చొప్పున, మొత్తం 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. ప్రాజెక్టులో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ పనులను సమాంతరంగా చేపడుతూ పనులను వేగవంతం చేస్తున్నారు.



**టర్బైన్‌కు స్టాటర్ కీలకం**

జల విద్యుత్ కేంద్రంలో నీటి ప్రవాహంతో టర్బైన్ తిరిగినప్పుడు దానికి అనుసంధానమైన రోటర్ తిరుగుతుంది. రోటర్ చుట్టూ ఉండే స్థిర భాగమే స్టాటర్. రోటర్ తిరుగుతున్న సమయంలో స్టాటర్‌లో ఏర్పడే అయస్కాంత క్షేత్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అందువల్ల జనరేటర్‌లో స్టాటర్ అత్యంత కీలకమైన భాగం. స్టాటర్ ఏర్పాటు పూర్తవడం యూనిట్ ఎలక్ట్రో-మెకానికల్ పనుల్లో ఒక ముఖ్యమైన దశగా అధికారులు పేర్కొన్నారు.

స్టాటర్‌లో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన కాయిల్స్, కోర్ వంటి కీలక భాగాలు ఉంటాయి. రోటర్--స్టాటర్ మధ్య అత్యంత కచ్చితమైన సమన్వయం ఉండేలా వీటి ఏర్పాటు చేస్తారు. యంత్ర సామర్థ్యం, విద్యుత్ ఉత్పత్తి స్థిరత్వం, దీర్ఘకాలిక పనితీరులో స్టాటర్ కీలకం.

**లక్ష్యానికి అనుగుణంగా పనులు**

పుష్కరాల ప్రారంభం నాటికి తొలి ఆరు యూనిట్లను సిద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. దీనికి అనుగుణంగా నిర్మాణ సంస్థ ఎం ఈ ఐ ఎల్ , జెన్కో అధికారులు సమన్వయంతో పనులను వేగవంతం చేస్తున్నారు. సివిల్ నిర్మాణ పనులతో పాటు టర్బైన్, జనరేటర్, ఇతర ఎలక్ట్రో-మెకానికల్ పరికరాల ఏర్పాటు పనులను దశలవారీగా చేపడుతున్నారు.

ఈ సందర్భంగా ఏపీ జెన్కో హైడల్ విభాగం డైరెక్టర్ సుజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పోలవరం జల విద్యుత్ కేంద్రం రాష్ట్ర విద్యుత్ అవసరాలకు ఎంతో ప్రాధాన్యమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి యూనిట్ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగాలని అన్నారు. స్టాటర్, రోటర్ వంటి కీలక పరికరాల ఏర్పాటు సమయంలో అత్యంత కచ్చితత్వం అవసరమని, ఇంజినీరింగ్ ప్రమాణాలను పాటిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. యూనిట్ల పనులు ఒక్కొక్క దశను దాటుతున్న కొద్దీ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం మరింత చేరువవుతుందని తెలిపారు. ఆరు యూనిట్లను నిర్దేశిత సమయానికి అందుబాటులోకి తీసుకురావడమే ప్రస్తుత ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్ట్ ను అనుకున్న సమయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు.

**సమన్వయంతో పనులు..**

పోలవరం విద్యుత్ కేంద్రం నిర్మాణ సంస్థ ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్‌బాబు అంగర మాట్లాడుతూ.. ప్రాజెక్టులో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల పనులను సమాంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలకమైన ఎలక్ట్రో-మెకానికల్ పరికరాల ఏర్పాటు పనులను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా చేపడుతున్నామని చెప్పారు.

తొలి యూనిట్‌లో స్టాటర్ ఏర్పాటు, రోటర్ బిగింపు పనులు ప్రారంభం కావడం ప్రాజెక్టు పురోగతిలో ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. పనుల వేగాన్ని పెంచడంతో పాటు ప్రతి దశలో నాణ్యత, భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఆరు యూనిట్లను లక్ష్య సమయానికి సిద్ధం చేసేందుకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగిస్తూ ఇంజినీరింగ్ బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని చెప్పారు.

**960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి**

పోలవరం జల విద్యుత్ కేంద్రంలోని 12 యూనిట్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మొత్తం 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. జల విద్యుత్ కావడంతో ఇంధన వ్యయ భారం లేకుండా నీటి ప్రవాహాన్ని విద్యుత్ ఉత్పత్తికి వినియోగించుకునే అవకాశం ఉంటుంది. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థలో పీక్ డిమాండ్ సమయంలో ఈ కేంద్రం ఉత్పత్తి చేసే విద్యుత్ కీలకంగా ఉపయోగపడనుంది. ప్రస్తుతం తొలి యూనిట్‌లో స్టాటర్, రోటర్ పనులు ప్రారంభం కావడంతో మిగిలిన యూనిట్లలోనూ సంబంధిత పనులను వేగవంతం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తిచేసేందుకు జెన్కో, ఎంఈఐఎల్ అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా ఐఐసీఏ మూడో సీఎస్ఆర్ దినోత్సవం7

## సీఎస్ఆర్‌కు భారతీయ సంప్రదాయం, ట్రస్టీషిప్ భావనే పునాది: ఐఐసీఏ డీజీ, సీఈఓ జ్ఞానేశ్వర్ కుమార్ సింగ్

**అక్టోబర్ 6, 7 తేదీల్లో న్యూఢిల్లీలో జాతీయ సీఎస్ఆర్ సదస్సు**

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసీఏ) మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మూడో సీఎస్ఆర్ దినోత్సవాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఐఐసీఏ డైరెక్టర్ జనరల్, సీఈఓ జ్ఞానేశ్వర్ కుమార్ సింగ్ ఐఐసీఏ సర్టిఫైడ్ సీఎస్ఆర్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ 11వ బ్యాచ్ సభ్యులను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేశారు. ఐఐసీఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం, మూడో జాతీయ కార్పొరేట్ సామాజిక బాధ్యత సదస్సు, ప్రదర్శన (ఎన్‌సీసీఎస్ఆర్ 2026)కు ముందస్తు కార్యక్రమంగానూ నిలిచింది.

2019లో జాతీయ సీఎస్ఆర్ అవార్డుల కార్యక్రమంలో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అక్టోబర్ 2వ తేదీని కార్పొరేట్ సామాజిక బాధ్యతకు అంకితం చేయాలని సూచించారు. మహాత్మా గాంధీ ప్రతిపాదించిన ట్రస్టీషిప్ తత్వం ఆధారంగా నిర్వహించే ఐఐసీఏ సీఎస్ఆర్ దినోత్సవం, దేశంలో మారుతున్న సీఎస్ఆర్ వ్యవస్థపై చర్చ, గుర్తింపు, సహకారం, విజ్ఞాన భాగస్వామ్యానికి వేదికగా నిలుస్తోంది.

ఐఐసీఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ అధిపతి, కోర్సు డైరెక్టర్ డాక్టర్ గరిమా దధీచ్ మాట్లాడుతూ, బాధ్యతను సమర్థవంతమైన ఫలితంగా మార్చగల శిక్షణ పొందిన నిపుణులు సీఎస్ఆర్ రంగానికి మరింత అవసరమని అన్నారు. ఈ లక్ష్యంతోనే శిక్షణ కార్యక్రమాన్ని జాతీయ సదస్సుతో అనుసంధానించినట్లు తెలిపారు. ఎన్‌సీసీఎస్ఆర్ 2026కు దేశవ్యాప్తంగా 550 మందికి పైగా ప్రతినిధులు హాజరుకానున్నారని వెల్లడించారు.

జ్ఞానేశ్వర్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, అక్టోబర్ 2వ తేదీకి, సీఎస్ఆర్‌కు తాత్విక సంబంధం ఉందన్నారు. “భారతదేశంలో సీఎస్ఆర్‌కు భారతీయ సంప్రదాయం, ట్రస్టీషిప్ భావన పునాది. ఇది కేవలం కంపెనీల చట్టం వల్ల ఏర్పడింది కాదు” అని



పేర్కొన్నారు. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 166(2)ను ప్రస్తావిస్తూ, ఒక సంస్థ సమాజంలో భాగంగా పనిచేస్తుందని, వాటాదారులకే కాకుండా ఉద్యోగులు, సమాజం, పర్యావరణం పట్ల కూడా బాధ్యత వహించాలని చట్టం గుర్తించిందన్నారు.

సీఎస్ఆర్ వ్యవస్థ పరిణామాన్ని వివరిస్తూ, తప్పనిసరి చేసిన తొలి ఏడాది సుమారు రూ.10,000 కోట్లుగా ఉన్న సీఎస్ఆర్ వ్యయం 2023--24 ఆర్థిక సంవత్సరానికి దాదాపు రూ.35,000 కోట్లకు చేరిందని తెలిపారు. తొలినాళ్లలోని “నిబంధనలు పాటించండి లేదా కారణం వివరించండి” విధానం నుంచి, 2019 సవరణలు, 2021 నిబంధనల వరకు వ్యవస్థ అభివృద్ధి చెందిందన్నారు. వినియోగించని సీఎస్ఆర్ నిధుల ఖాతా, బహుళ సంవత్సరాల ప్రాజెక్టులు, నిధుల వినియోగ ధ్రువీకరణ, ప్రభావ అంచనా వంటి అంశాలు ఈ మార్పుల్లో భాగమయ్యాయని వివరించారు.

ప్రభుత్వ వ్యయానికి అదనంగా నిధులు సమకూర్చే విధానంగా మాత్రమే సీఎస్ఆర్‌ను చూడకూడదని ఆయన అన్నారు. సామాజిక రంగంలో కొత్త విధానాలను పరీక్షించడంతో పాటు, కార్పొరేట్ వనరులు, సాంకేతికత, నైపుణ్యాన్ని వినియోగించి విస్తృత ప్రభావం సృష్టించడమే సీఎస్ఆర్ లక్ష్యమని చెప్పారు.

సీఎస్ఆర్ ప్రాజెక్టుల్లో చాలావరకు అవసరాల ఆధారంగా కాకుండా, సంస్థలకు పరిచయమున్న రంగాలు, ప్రాంతాలు, అమలు సంస్థల ఆధారంగా ఎంపికవుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ భాగస్వామ్యంతో అవసరాలను గుర్తించే సీఎస్ఆర్, అవసరాల అంచనా మరియు సామాజిక ప్రభావ అంచనాకు ప్రామాణిక విధానం, అమలు సంస్థల సామర్థ్యవృద్ధి అవసరమని సూచించారు.

జిల్లాల యంత్రాంగం, సంస్థలు, సమాజాలు తమ అవసరాలను నమోదు చేసి కంపెనీల దృష్టికి తీసుకెళ్లేందుకు కేంద్ర మంత్రిత్వ శాఖ సీఎస్ఆర్ ఎక్స్ఛేంజ్ పోర్టల్ ఉపయోగపడుతుందని తెలిపారు. అధిక ప్రభావం కలిగించే జాతీయ ప్రాజెక్టుల కోసం ఒకే రంగంలోని కంపెనీలు నిధులను సమీకరించి కలసి పనిచేయాలని కూడా సూచించారు.

వికసిత్ భారత్ లక్ష్యాన్ని కేవలం ఆర్థిక వ్యవస్థ పరిమాణంతోనే కొలవలేమని సింగ్ అన్నారు. “వికసిత్ భారత్‌కు అభివృద్ధి చెందిన ఆలోచనా విధానం, సామాజిక స్పృహ కూడా అవసరం” అని పేర్కొన్నారు. ఖర్చు చేయడం నుంచి సమాజాన్ని మార్చే దిశగా, నిబంధనల పాటింపు నుంచి నిబద్ధత వైపు, నివేదికల నుంచి ఆధారాల వైపు, విడివిడిగా చేపట్టే కార్యక్రమాల నుంచి సహకారం వైపు మారాలని పిలుపునిచ్చారు. సాంకేతికత ఆధారిత పర్యవేక్షణతో ఈ మార్పులకు బలం చేకూర్చాలని, సీఎస్ఆర్ తత్వానికి ప్రతినిధులుగా నిలవాలని కార్యక్రమంలో పాల్గొన్నవారిని కోరారు.

ఎన్‌సీసీఎస్ఆర్ 2026 అక్టోబర్ 6, 7 తేదీల్లో న్యూఢిల్లీలోని ది అశోక్ హోటల్‌లో జరగనుంది. “వికసిత్ భారత్ కోసం సీఎస్ఆర్ స్ఫూర్తికి పునఃరూపకల్పన: నిబంధనల పాటింపు నుంచి నిబద్ధత వైపు” అనే ఇతివృత్తంతో ఐఐసీఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ఈ సదస్సును నిర్వహిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్పొరేట్ రంగం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేట్ ఫౌండేషన్లు, అమలు సంస్థలు, ఐక్యరాజ్యసమితి సంస్థలు, విద్యాసంస్థల ప్రతినిధులు ఇందులో పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు ఐదు ఉన్నతస్థాయి చర్చా వేదికలు, ఒక ఫైర్‌సైడ్ చాట్ నిర్వహించనున్నారు. సదస్సుతో పాటు జాతీయ సీఎస్ఆర్ ప్రదర్శన కూడా జరగనుంది. వికసిత్ భారత్ ఏ 2047 లక్ష్యానికి అనుగుణంగా నాలుగు ఇతివృత్తాలపై 30 నుంచి 40 స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. యువ (విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి), గరీబ్ (ఆకాంక్షిత జిల్లాలు, గిరిజనులు, అణగారిన వర్గాలు), అన్నదాత (వ్యవసాయం, గ్రామీణ జీవనోపాధి), నారీశక్తి అంశాలు ప్రదర్శనలో చోటు చేసుకోనున్నాయి.

# తప్పుడు పత్రాలు సమర్పిస్తేకఠిన చర్యలు

## -తెలంగాణ సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:

తెలంగాణ ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా పలు చోట్ల ఫారమ్-7 పత్రాలు పెద్ద ఎత్తున వెలుగులోకి వస్తుండటం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ప్రధానంగా ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ముషీరాబాద్, బహదూర్పుర నియోజకవర్గంలోని ప్రీ ప్రింటెడ్ దరఖాస్తులకు సంబంధించిన వీడియోలో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఈ అంశంపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇవాళ స్పందించింది. ఓటర్ల నమోదు,సవరణలప్రక్రియలో తప్పుడు సమాచారంతో నకిలీ దరఖాస్తులు సమర్పించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల





అధికారి సుదర్శన్ రెడ్డి.. జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఈ క్రమంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల వద్దకు భారీ సంఖ్యలో ఓట్ల తొలగింపునకు సంబంధించి ఫారమ్-7 బల్క్ దరఖాస్తులు వస్తున్నాయని, అందులో అనేకంగా నకిలీవిగా వస్తున్నాయని సీఈవో కార్యాలయం దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన సీఈఓ.. ఓటర్ల జాబితాలో పేర్ల మార్పులు, చేర్పులు లేదా తొలగింపుల కోసం ఫారమ్-6, 66, 7, 8 ద్వారా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం లేదా తప్పుడు డిక్లరేషన్ ఇచ్చే అభ్యర్థులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారం-7లపై నిబంధనల ప్రకారం ముందస్తు విచారణ జరిపిన తర్వాతే చర్యలు చేపట్టాలని సూచించారు.

## మూడేళ్లు గడుస్తున్నా పేదలకు అందని ఇళ్లు.. ఎన్నికల హామీలకే పరిమితమైన ప్రభుత్వ తీరుపై ప్రజల మండిపాటు!




**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్:రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ, ఇప్పటివరకు నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టించి ఇచ్చిన దాఖలాలు లేవని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ కేవలం మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో పేదల సొంతింటి కల నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వస్తున్నాయి.

**ఎదురుచూస్తున్న నిరుపేదలు:**
రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం, గృహ నిర్మాణాల కోసం పదేపదే ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మళ్ళీ మళ్ళీ ఇళ్లు కట్టిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప, కనీసం ఒక్క ఇంట గూడు కూడా నేడు క్షేత్రస్థాయిలో సాకారం కాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2029 నాటికి ఎన్నికలు వస్తున్న తరుణంలో మళ్లీ రాజకీయ లబ్ధి పొందడానికే నేతలు ఇలాంటి మాటలు చెబుతున్నారని మండిపడుతున్నారు.

**చేతల్లో చూపించాలి:**
ఇకనైనా కేవలం మాటలు చెప్పడం మాని, సంక్షేమ పథకాలను మరియు గృహ నిర్మాణాలను నిజంగా అమలు చేసి చూపించాలని, ప్రజల మన్ననలు పొందితేనే ప్రభుత్వానికి సార్థకత ఉంటుందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. మాటల గారడీతో కాలం వెల్లదీస్తే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

## భీమవరంలో దంచికొట్టిన భారీ వర్షం -- జలమయమైన రహదారులు, స్తంభించిన జనజీవనం!



**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

**భీమవరం:**
పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో సోమవారం తెల్లవారుజాము నుంచి ఆకస్మికంగా భారీ వర్షం కురిసింది. ఈ వర్షం ప్రభావంతో పట్టణంలోని పలు కీలక ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. ఎప్పుడు లేని విధంగా ఉదయాన్నే పడిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి.

**కాల్వలను తలపిస్తున్న ప్రధాన రహదారులు:**
నగరంలోని ప్రధాన రహదారులన్నీ వర్షపు నీటితో నిండిపోయి నదులను, కాలువలను తలపించాయి. రోడ్లపై భారీగా నీరు చేరడంతో వాహనదారులు, ద్విచక్ర వాహన యజమానులు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాలు నీటిలో మునిగిపోవడంతో అనేకచోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

**రైల్వేస్టేషన్ ప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు:**
ముఖ్యంగా, స్థానిక రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ప్రాంగణమంతా వర్షపు నీటితో నిండిపోయి పూర్తిగా కాలువలా మారిపోయింది. రైలు ప్రయాణాలు నిమిత్తం స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు ఆ నీటిలోనే నడుచుకుంటూ వెళ్లలేక నానా అవస్థలు పడ్డారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర చికాకులు ఎదుర్కొన్నారు.

**స్తంభించిన జనజీవనం:**
ఉదయం వేళ కురిసిన ఈ భారీ వర్షం కారణంగా నగరంలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఆఫీసులకు, పనులకు వెళ్లేవారు సమయానికి బయటకు రాలేక ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్లపై నిలిచిన నీటిని తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## తిరుమలలో భక్తుల రద్దీ -- సర్వదర్శనానికి 10 గంటల సమయం, రద్దయిన వీఐపీ బ్రేక్ దర్శనాలు!



**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

తిరుమల:
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు భక్తుల తాకిడి భారీగా పెరిగింది. సోమవారం ఉదయం తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 21 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి.

**దర్శన సమయాలు మరియు హుండీ ఆదాయం:**
ఎలాంటి టోకెన్లు లేకుండా సర్వదర్శనానికి వెళ్లే భక్తులకు ప్రస్తుతం సుమారు 10 గంటల సమయం పడుతోంది. ఇదిలా ఉండగా, ఆదివారం ఒక్కరోజే శ్రీవారిని 90,292 మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.61 కోట్లు లభించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.

**భక్తులకు టీటీడీ వసతులు:**
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిరంతరం అల్పాహారం, తాగునీరు, పాలు అందిస్తూ అవసరమైన ఏర్పాట్లు చేస్తోంది.

**వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దు:**
అక్టోబర్ 5వ తేదీ సోమవారం నాడు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులందరూ ఈ విషయాన్ని గమనించి, టీటీడీ జారీ చేస్తున్న సూచనలు తెలుసుకుని స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసుకోవాలని కోరడమైనది.

## విశాఖ నేవీ అధికారి ప్రదీప్ ముఖర్జీ అరెస్ట్ – పాకిస్థాన్ గూఢచారికి సున్నిత సమాచార లీక్!




**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

కోయంబత్తూరు/విశాఖపట్నం:
కోయంబత్తూరులోని ఐఎన్ఎస్ అగ్రాణి వద్ద విశాఖ నేవీ అధికారి ప్రదీప్ ముఖర్జీని అధికారులు అరెస్ట్ చేశారు. పాకిస్థానీ గూఢచారికి దేశానికి సంబంధించిన సున్నిత సమాచారాన్ని చేరవేశారన్న తీవ్రమైన ఆరోపణలు ఆయనపై ఉన్నాయి.

హనీట్రాప్ ద్వారా సమాచార సేకరణ:
సోషల్ మీడియా ద్వారా పాకిస్థాన్ ఏజెంట్‌తో పరిచయం ఏర్పడిందని, హనీట్రాప్ ద్వారా ఆయన సున్నిత సమాచారాన్ని సేకరించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. విశాఖ నేవల్ బేస్‌కు సంబంధించిన అత్యంత కీలకమైన సమాచారాన్ని ఆయన షేర్ చేశారని ప్రాథమిక విచారణలో ఆరోపణలు వెలువడ్డాయి. ఈ ఉదంతంపై నిఘా వర్గాలు మరింత లోతుగా దర్యాప్తు జరుపుతున్నాయి.

## నేడు, రేపు విశాఖలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటన – హిందూస్థాన్ షిప్‌యార్డ్ సందర్శన!



**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

విశాఖపట్నం:
దేశ రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం, మంగళవారం విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన హిందూస్థాన్ షిప్‌యార్డ్‌ను సందర్శించి, అక్కడ పలు కీలక కార్యక్రమాలలో పాల్గొంటారు.

కీలక ప్రాజెక్టుల ప్రారంభం:
నేవీకి సంబంధించిన ముఖ్యమైన ప్రాజెక్టులను కూడా ఆయన ప్రారంభించనున్నారు అని సమాచారం. ఈ పర్యటన రక్షణ రంగంలో అత్యంత ముఖ్యమైన పరిణామాలకు దారితీయవచ్చని భావిస్తున్నారు.

## బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, ద్రోణాదుల గ్రామంలో దశాబ్దాలుగా వీడని డ్రైనేజీ సమస్య – అప్రమత్తం కాని అధికారులు, నాయకులు!



**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

**ద్రోణాదుల గ్రామం:**
బాపట్ల జిల్లా మార్టూరు మండలం పరిధిలోని ద్రోణాదుల గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామంలో డ్రైనేజీ సమస్య దశాబ్దకాలంగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఏ పాలకులొచ్చినా, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఎంతమంది ఎమ్మెల్యేలు మారినా సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు.

**ఇంటింటి మధ్య గొడవలు - పోలీస్ స్టేషన్ వరకు పంచాయితీలు:**
గ్రామంలోమురుగునీరు నిలిచిపోవడం, ఇళ్ల ముందుకేడ్రైనేజీనీరుప్రవహించడం నిత్యకృత్యంగా మారింది. మురుగు నీటి ప్రవాహం మరియు పక్కవారితో తలెత్తే వివాదాల కారణంగా గ్రామస్థులమధ్యతరచూఘర్షణలుజరుగుతున్నాయి. చిన్న చిన్న విషయాలకే ఇరుగుపొరుగు వారు కొట్లాడుకునేస్థాయికిపరిస్థితులుదిగజారిపోయాయి. ఒక్కోసారి ఈ గొడవలు ఎంతవరకు వెళు_న్నాయంటే, ఏకంగా పోలీస్ స్టేషన్ల వరకు కేసులు, పంచాయితీలు నడుస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
"చూద్దాం... చేద్దాం..." అంటున్నారే తప్ప చర్యలు శూన్యం:
"వస్తాం,పరిశీలిస్తాం,త్వరలోనేసమస్యపరిష్కరిస్తాం' ' అంటూ కాలం గడపడమే తప్ప ఇప్పటివరకు ఏ ఒక్క నాయకుడు కూడా దీనిపై శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేయలేదని ప్రజలు మండిపడుతున్నారు. రోడ్లపైనే మురుగునీరు పారుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోతున్నారు.

**అధికారుల ఉదాసీన వైఖరి:**
సమస్య ఎంత తీవ్రంగా ఉన్నా, స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన నామమాత్రంగానే ఉంటోందనిగ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల ఉదాసీన వైఖరి వల్లే ద్రోణాదుల గ్రామంలో పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, వర్షాకాలంలో అయితే దుర్వాసనతో, దోమల బెడదతో నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనాసంబంధితఅధికారులు,ప్రజాప్రతినిధులుస్పందించిద్రోణాదుల గ్రామంలో నిలిచిపోయిన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, శాశ్వత కాల్వల నిర్మాణాన్ని చేపట్టి ప్రజలను ఈ నరకం నుండి బయటపడేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## కోటప్పకొండ అభివృద్ధిపై నేతల నిర్లక్ష్యం.. ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమవుతున్న పల్నాడు ప్రజలు!




**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

**ఆంధ్రప్రదేశ్ (పల్నాడు జిల్లా):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి వారి సన్నిధి అభివృద్ధి నోచుకోకపోవడంపై స్థానికులు, భక్తుల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు ఎంతమంది వచ్చినా, నేరుగా వారి దృష్టికి సమస్యలు తీసుకెళ్ళినా పనుల్లో వేగం కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం, సనాతన ధర్మం అంటూ మాటలు చెప్పడానికే నేతలు వస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి మాత్రం చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు.

**ప్రధాన సమస్యలు ఇవే:**
రెండో ఘాట్ రోడ్డు నిర్మాణం: జాతర సమయాల్లో మరియు రద్దీ వేళల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రెండో ఘాట్ రోడ్డు నిర్మాణానికి తక్షణ నిధులు కేటాయించాలని కోరుతున్నా అధికారుల నుంచి స్పందన కరువైంది.
పాత కోటేశ్వర స్వామి మరియు మెట్ల మార్గం: స్వామి వారి పాత ఆలయ ప్రాంతం, మెట్ల మార్గం అభివృద్ధిని గాలికొదిలేశారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం "చూద్దాం, చేద్దాం" అంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శిస్తున్నారు.
నిధుల అంచనా మరియు మౌలిక వసతులు: కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డు, మెరుగైన తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం మరియు ఇతర అన్ని మౌలిక వసతుల కల్పనకు సుమారు 100 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తేనే పనులు పూర్తిస్థాయిలో జరిగి క్షేత్రం అభివృద్ధి చెందుతుందని, ఇందుకు సంబంధించిన అంచనాలతో పనులు చేపడితే బాగుంటుందని స్థానికులు, భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం:**
రాబోయే స్థానిక సంస్థల (జెడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీ) ఎన్నికలతో పాటు రానున్న ప్రతి ఎన్నికల్లోనూ పాలకుల నిర్లక్ష్య వైఖరికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోతే, దాతలు లేదా మహానుభావులు ఎవరైనా ముందుకు వచ్చి, ప్రభుత్వాలపై ఆధారపడకుండా నేరుగా పనులు చేయించి తమ పేర్లు నిలబెట్టుకోవాలని, నాణ్యమైన పనులకే కూలీ డబ్బులు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. కోటప్పకొండ లాంటి ప్రముఖ శైవ క్షేత్రాన్ని అభివృద్ధి చేయడానికి స్వచ్ఛంద దాతలు ముందుకు రావాలని ప్రజల నుంచి డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

## ప్లాస్టిక్ నోట్ల ఎంట్రీపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన - త్వరలో రానున్న పది, ఇరవై రూపాయల ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు!




**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

ముంబై/న్యూఢిల్లీ:
దేశంలో ప్లాస్టిక్ నోట్ల చెల్లుబాటుకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా తొలి విడతగా కేవలం పది రూపాయలు మరియు ఇరవై రూపాయల విలువైన ప్లాస్టిక్ నోట్లను మాత్రమే ప్రయోగాత్మకంగా ఫీల్డ్ ట్రయల్స్ రూపంలో చలామణిలోకి తెచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.ప్రస్తుతానికియాభై రూపాయలు, వంద రూపాయలు లేదా ఇతర పెద్ద నోట్ల విషయంలో ఎలాంటి ట్రయల్స్ లేవు, కేవలం పది మరియు ఇరవై రూపాయల నోట్లతోనే ఈ ప్రయోగం ప్రారంభం కానుంది.

**కోటి నోట్ల చలామణి - ప్రత్యేక ప్రణాళిక:**
ప్రభుత్వ అనుమతితో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి కరెన్సీ నోటు విలువకు సంబంధించి సుమారు ఒక బిలియన్ లేదా కోటి పైచిలుకు పాలిమర్ బ్యాంకు నోట్లను ఫీల్డ్ ట్రయల్స్ నిమిత్తం ముద్రించి ప్రజల మధ్యలోకి తీసుకురానుంది. ఈ నూతన ప్లాస్టిక్ నోట్ల తయారీకి కావాల్సిన ప్రత్యేక మెటీరియల్ మరియు పాలిమర్ సరాఫరా కోసం వివిధ గ్లోబల్ కంపెనీల నుంచి రిజర్వ్ బ్యాంక్ ప్రతిపాదనలను ఆహ్వానించింది.

ప్లాస్టిక్‌నోట్లప్రత్యేకతలుమరియుప్రయోజనాలు:
ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లతో పోలిస్తే, ఈ ప్లాస్టిక్ నోట్ల మన్నిక చాలా ఎక్కువగా ఉంటుంది.
నీటిలో తడిచినా, ధూళి అంటినా లేదా మురికి పట్టినా ఇవి త్వరగా పాడవవు. అలాగే ఇవి అంత సులభంగా చిరిగిపోవు.
ఈ నోట్లలో అత్యాధునిక భద్రతా ఫీచర్లు ఇమిడి ఉండటం వల్ల నకిలీ నోట్లను తయారు చేయడం అసాధ్యం, దీనిద్వారా నకిలీ కరెన్సీకి పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయవచ్చు.

కాగితపు నోట్లు రద్దు అవ్వుయా?
ప్రజల్లో ఉన్న అపోహలకు తెరదించుతూ కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. ప్లాస్టిక్ నోట్లు వచ్చినంత మాత్రాన ప్రస్తుతం ఉన్న కాగితపు నోట్లు రద్దు కావని, పాత కాగితపు నోట్లు మరియు ఈ కొత్త ప్లాస్టిక్ నోట్లు రెండూ సమాంతరంగా మార్కెట్లో కలిసి ప్రయాణిస్తాయి అని స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ అయిన 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణ్ ప్రైవేట్ లిమిటెడ్' పర్యవేక్షించి అమలు చేయనుంది. ఈ ప్రయోగాత్మక పరీక్షలు విజయవంతం అయితే భవిష్యత్తులో మిగతా నోట్లకు కూడా ప్లాస్టిక్ రూపం తెచ్చే అవకాశం ఉంది.

## పేటలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే (APUWJ) సాధారణ సమావేశం



**పల్నాడు జిల్లా చిలకలూరిపేట**
**అక్టోబర్ 05 (త్రినేత్ న్యూస్)**

చిలకలూరిపేటపట్టణంలోనిఅమరావతిరెసిడెన్సీలో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ సాధారణ సమావేశంఉత్సాహపూరితవాతావరణంలోజరిగింది.పల్నాడుజిల్లాఎగ్జిక్యూటివ్‌మెంబర్,చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సీనియర్ పాత్రికేయులు హాజరై తమ అమూల్యమైన సూచనలు,సలహాలు అందించారు.

పాత్రికేయ వృత్తికి వన్నెతెచ్చేలా నడవడిక:అడపా అశోక్ కుమార్
ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అడపా అశోక్ కుమార్ పాత్రికేయుల జీవనశైలి, యూనియన్‌విధివిధానాలపైసూచనలుఅందించారు. ముఖ్యంగా నూతనంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెడుతున్న యువ విలేకరులకు ఆయన దిశానిర్దేశం చేశారు.సమాజంలో విలేకరి అంటే కేవలం వార్తలు రాసే వ్యక్తి కాదని, ప్రజల పక్షాన నిలబడేబాధ్యతాయుతమైన గొంతుక అని ఆయన గుర్తుచేశారు. నిష్పక్షికంగా వ్యవహరిస్తూ,వృత్తిగత విలువలు కాపాడుకుంటూ నిజాయితీగా ఎలా నడుచుకోవాలోవివరించారు.యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు.

**కష్టకాలంలో ఐకమత్యమే శ్రీరామరక్ష**
రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి షేక్ మస్తాన్ మాట్లాడుతూ విలేకరులుక్షేత్రస్థాయిలో వార్తా సేకరణలోఎదుర్కొనేసమస్యలు,వాటినిఅధిగమించే వ్యూహాలనువివరించారు. విలేకరులకు ఎటువంటి కష్టం వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని, ఐకమత్యంతో నిలబడాల్సిన విజ్ఞప్తి చేశారు.

**"ఐకమత్యమే మహాబలం"**
ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఉప్పాల సుభాని,సెక్రటరీ సయ్యద్ సిద్దిక్ లు మాట్లాడుతూ "ఐకమత్యమే మహాబలం" అని ఉద్ఘాటించారు. మనలో మనంభేదాభిప్రాయాలు పక్కనపెట్టి కలిసికట్టుగా అడుగులు ముందుకు వేసినప్పుడే పాత్రికేయ వర్గానికి సమాజంలో మరింత గౌరవం, రక్షణ లభిస్తాయని స్పష్టం చేశారు.

**సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వార్తా రచన**
పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్.వి.ఎస్. ప్రసాద్‌వార్తారచనలోనిమెలకువలనుసోదాహరణంగా వివరించారు. వార్తలు రాసేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి,వాస్తవాలను నిర్ధారణ చేసుకున్న తర్వాతే వార్తను ఎలా ప్రచురించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు.కేవలం సమస్యను రాయడమే కాకుండా,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి పకడ్బందీగా ఎలా తీసుకెళ్లాలి, పరిష్కారం దొరికేలా ఎలా ఫాలోఅప్ చేయాలి అనే అంశాలను విశదీకరించారు.

**సమాజంలో విలేకరుల పాత్ర అత్యంత కీలకం - సీనియర్ల సూచనలు**
ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు ధూళిపాళ్ల శ్రీకాంత్, సీనియర్ పాత్రికేయులు ఆలపాటిఆంజనేయులు, కొప్పుల కళ్యాణ్ చక్రవర్తి తదితరులు తమ సుదీర్ఘ అనుభవాలను పంచుకున్నారు. సమాజంలో రుగ్మతలను పారద్రోలి, సానుకూల మార్పు తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్రను ఎవరూ విస్మరించలేరన్నారు. విలువలతో కూడిన జర్నలిజం ద్వారా ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు తమ అనుభవాలను నూతన విలేకరులతో పంచుకుంటూ, పత్రికా వృత్తికి భంగం కలగకుండా ప్రతి ఒక్కరూఆదర్శవంతంగా నడుచుకోవాలని ముక్తకంఠంతో తీర్మానించారు. సమావేశం అనంతరం పలువురు పాత్రికేయులు నాయకత్వాన్ని బలపరుస్తూ ఏపీయూడబ్ల్యూజే అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: సీఐ మురళి వార్నింగ్ – పల్నాడు జిల్లా గురజాలలో హెచ్చరిక!



అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

గురజాల:

పల్నాడు జిల్లా గురజాలలో యువత గ్రూపులుగా ఏర్పడి గొడవలకు దిగితే రౌడీషీట్లు తెరిచి, నగర బహిష్కరణ చేస్తామని సీఐ మురళి తీవ్రంగా హెచ్చరించారు. రెండు కన్నా ఎక్కువ కేసులు ఉంటే ఈ చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

**తల్లిదండ్రులకు సూచన:**

తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. సమాజంలో శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## బాపట్ల భావనారాయణ స్వామి ఆలయంలో రేపు 'వరుణ యాగం' - ప్రత్యేక పూజలు నిర్వహించనున్న యాజ్ఞికులు!

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

బాపట్ల:

బాపట్ల పట్టణంలోని శ్రీమత్ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి దివ్య సన్నిధిలో, లోక క్షేమం కొరకు, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

**యాగం నిర్వహణ వివరాలు:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం (ఆరవ తేదీ) ఉదయం 6 గంటల 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆలయ యాజ్ఞికుల ఆధ్వర్యంలో 'వరుణ యాగం' అత్యంత



వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించారు. భక్తులు ఈ యాగంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది.

## పురుషోత్తపట్నంలో గుర్తు తెలియని వ్యక్తులు చైన్ స్నాచింగ్



అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

చిలకలూరిపేట పట్టణం పురుషోత్తమపట్నంలో అచ్చు కోలా భాస్కర్ వీధిలో తీవ్ర కలకలం రేగింది. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పసుపులేటి గీతను వెనుకమల నుండి ఇంట్లోకి వెళ్ళి, మాట్లాడుతూ మాట్లాడుతూ మెడలో ఉన్న రెండు సవర్ల బంగారు చైను లాక్కొని ద్విచక్ర వాహనంపై అదృశ్యమయ్యారు. ప్రస్తుతం బంగారు ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో కూలి నాలి చేసుకుని రూపాయి రూపాయి కూడా పెట్టి మెడలో వేసుకుని ఉన్నటువంటి గీత బంగారు చైను బలవంతంగా లాక్కొని పోవడంతో గీత ఇరుగుపొరుగు వారితో కన్నీరు మున్నీరు అవుతున్నారు. స్థానికులు ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిలకలూరిపేట, నరసరావుపేట మున్సిపాలిటీలను ఎస్సీలకు రిజర్వ్ చేయాలి



అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావుపేట మున్సిపాలిటీలను ఎస్సీలకు రిజర్వ్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కోట సుబ్బు మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి పాలేం రాజు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసి, ఈ మున్సిపాలిటీల ఎస్సీ రిజర్వేషన్ అంశాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రధానంగా కోరారు.

నరసరావుపేట మున్సిపాలిటీలో ప్రధానంగా నాలుగు సామాజిక వర్గాలు మెజారిటీగా ఉన్నప్పటికీ, ఎస్సీలకు ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వకపోవడం వెనుక ఉన్న అంతరాన్ని రాజకీయ పార్టీలు బయటపెట్టాలని ఆయన ప్రశ్నించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో మున్సిపల్ రిజర్వేషన్ల విషయంలో ఎస్సీలకు న్యాయం చేయకపోతే దళిత వాడల నుంచి తీవ్రస్థాయిలో నిరసన సెగలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు గుండాల నగేష్, నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు దేవదానం మాదిగ, నరసరావుపేట మండల అధ్యక్షులు వేశపోగు తిమోతి మాదిగ, రోళ్లచర్ల మండల అధ్యక్షులు రెలంగి శ్యాంబాబు మాదిగ, ఈపూరీరు మండల అధ్యక్షులు మరియాదాసు మాదిగ, వినుకొండ ఇంచార్జ్, సీనియర్ నాయకులు పచ్చిగోళ్ళ సుధాకర్ మాదిగ, పట్టణాధ్యక్షులు వేల్పుల రాంబాబు మాదిగ, మహిళా నాయకురాలు రేపూడి శాంత కుమారి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో చికిత్స పొందుతున్న కమ్లి ని గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ.

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం నారాయణపూర్ తండాకు చెందిన బాణావత్ కమ్లి గుండెపోటుతో బాధపడుతూ మన్నెగూడలోని ఓ ప్రవైట్ హిస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి కమ్లి ని పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా 5,000 రూపాయలు భర్త శంకర్ నాయక్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నారాయణపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంజి నాయక్,శ్రీను,బర్కం గణేష్,మణిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారంలో రిలయన్స్ గ్యాస్ ప్లాంట్ నుండి వస్తున్న విపరీతమైన దుర్వాసనతో స్థానిక ప్రజలు ఊపిరాడక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

**సూరారంలో రిలయన్స్ గ్యాస్ దుర్వాసన: ఊపిరాడక జనం అల్లాడారు!**

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని సూరారం గ్రామంలో గ్యాస్ దుర్వాసన తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి సుమారు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న రిలయన్స్ గ్యాస్ ప్లాంట్ ప్రాంతం నుండి ఆదివారం విపరీతమైన దుర్వాసన వస్తుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

**వృద్ధులు, చిన్నారుల విలవిల:**

ఈ ఘాటైన గ్యాస్ దుర్వాసన కారణంగా



గ్రామస్థులు కనీసం ఊపిరి తీసుకోలేక ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు దగ్గు, తుమ్ములు, ఆయాసం మరియు కళ్ల మంటలతో తీవ్రంగా అల్లాడిపోతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో ఉండలేక, బయటకు రాలేక స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం:**

ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై సూరారం గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం ఏ క్షణంలోనైనా జరగొచ్చని భయపడుతున్న జనం, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఈ గ్యాస్ లీకేజీ లేదా దుర్వాసన సమస్యను అరికట్టాలని, తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## అల్లీపూర్ సింగల్ విండో చైర్మన్ గా తంగెళ్ళ రమేష్ ప్రమాణ స్వీకారం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ సింగల్ విండో నూతన చైర్మన్ తంగేళ్ళ రమేష్ మరియు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి హాజరైనా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు కాంగ్రెస్ శ్రేణులు రైతులు స్వాగతం పలికారు అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు

ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటి పెల్లి గంగారెడ్డి, సర్పంచ్ గౌతమి వెంకటరెడ్డి,ఫాక్స్ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు అడవాల కొండల్ రెడ్డి, పల్లి ఎల్లయ్య, దావనపల్లి నర్సయ్య, లోకిని రాజేందర్, దులూరి సుజాత దాసరపు వేణు రావు, మహమ్మద్ రాయబోసు, ఆకుల రాజేశం, నరసయ్య,షేర్‌బాలయ్య,ఏనుగులమల్లేష్,శీ,మంగళవారం వరమ్మ నాయకులు కోల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముఖిద్ సర్పంచులు గ్రామ మండల నాయకులు హాజరైనారు

## జగిత్యాలలో సబ్-ఇన్ స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్స్ 3 నెలల పాటు ఉచిత ప్రీలిమినరి ఎగ్జామినేషన్ రెసిడెన్సియల్ కోచింగ్

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

జగిత్యాల జిల్లాలో పోలీసు శిక్షణా సంస్థలలో, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సబ్-ఇన్స్పెక్టర్ మరియుపోలీస్‌కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల కొరకు జగిత్యాల జిల్లాలోని అర్హులైన ఏస్సీ/ఎస్టి/బీసీ మరియు మైనారిటీ నిరుద్యోగుల అభ్యర్థులకు మూడు నెలల పాటు ఉచిత ప్రీలిమినరి ఎగ్జామినేషన్ రెసిడెన్సియల్ శిక్షణకు డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థుల నుండి ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థుల ఎంపిక స్టడీ సర్కిల్ రిజర్వేషన్ రేషియో ప్రకారం




డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడును. అభ్యర్థులు తమ ధరఖాస్తుతో పాటు వారు దరఖాస్తు చేసిన ఎస్ ఐ పి సి రిజిస్ట్రేషన్ ఫారం, ఎస్ఎస్సి , ఇంటర్మీడియట్ , డిగ్రీ , టీసీ , కులం, ఆదాయం, నివాస హానరరీ డైరెక్టర్ , టీజీస్సీ స్టడీ సర్కిల్,తులసినగర్,జగిత్యాల్‌నందుసమర్పించ వలెను.ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరణకు చివరి తేది. 07-10-2026 సాయంత్రం 5.00 గం.ల వరకు.ఇతర వివరముల కొరకు 6303554770 ఫోన్ నెంబర్ను సంప్రదించగలరు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన జగిత్యాల ఫాక్స్అధ్యక్షుడు కొలుగూరి దామోదర్ రావు

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు, నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్యని జగిత్యాల ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే,డీసీసీ అధ్యక్షులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నూతన కార్యవర్గ సభ్యులు రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

రానున్న ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా చొరవ చూపాలని అన్నారు.జగిత్యాల ప్రాంతం ఉత్తర తెలంగాణకు మొదటి కాడ కేంద్రంగా ఉన్నదని నాలుగు జిల్లాలకు ఇక్కడ సాగు నీటి సంబంధించి ఉన్నత స్థాయి అధికారులు ఇక్కడ కార్యాలయాలు ఉండేవని అన్నారు. గతంలో ఉన్నతాధికారులు సైతం చలిగల్ వాలంటరీ వ్యవసాయ క్షేత్రంలో శిక్షణ పొందే వారని అన్నారు. జగిత్యాల ప్రాంతం వ్యవసాయానికి



ప్రసిద్ధి చెందినదని---రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం నూతన పాలవర్గ సభ్యులు కృషి చేయాలని అన్నారుఎల్ నీ నో ప్రభావం వల్ల వర్షాలు తగ్గాయని, కరెంటు ఉత్పత్తి సైతం తగ్గింది అని రైతులు ఆలోచన చేయాలని కోరారు

రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు ఎమ్మెల్యే. సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు డైరెక్టర్ లు అదరవేని రాజయ్య,మంచాల మల్లేశం,నట్టివెంకటేశం,బల్లని సారయ్య,రేగుంట దుబ్బవ్వ,పునుగోటి పురుషోత్తం రావు,నీరటి గంగారెడ్డి,జుంబర్తి శంకర్,బొల్లె గంగయ్య,కేతి రెడ్డి,సత్యనారాయణరెడ్డి,నాగిరెడ్డిగంగారెడ్డి,చమిల్ల మంజుల,ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి సమీండ్లశ్రీనివాస్.నక్కలరవీందర్ రెడ్డి.మహేశ్వర్ రావు.అంకం సతీష్.సేవాదల్ అధ్యక్షులు ముకేష్ కన్నా బొడ్డు దామోదర్ ,మల్లారెడ్డి, ఆనంద్ రెడ్డి, రమణారావు, నలువాల సురేష్, జయరామ్ సురేష్, దుమాల రాజ్‌కుమార్, మహేష్, శ్రీకాంత్, నరేష్, మల్లేష్, హరీష్.మహేష్ రాజేందర్.రాజశేఖర్ రెడ్డి.జిల్లా రవీందర్.రాజీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్‌లో ఎండిపోయిన వరి పంటను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు





అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిద్ధాపూర్ గ్రామంలో సుమారుగా 200 ఎకరాల్లో వరి పంట ఎండిపోవడంతో, బీఆర్ఎస్ నాయకులు, నియోజకవర్గ నాయకులు మోరిల్ శ్రీనివాసరావు పంట పొలాలను పరిశీలించారు.

పంట నష్టంతో ఆందోళనలో ఉన్న రైతులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. రైతులకు జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా కృషి చేయయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు

## 132 మంది లబ్ధిదారులకు రూ.1.32 కోట్ల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 5:

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం, పెద్దవంగర మండలం, రాయపర్తి మండలాలకు చెందిన 132 మంది లబ్ధిదారులకు రూ. 1,32,13,992 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా తొర్రూరు మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ. 46,05,336, పెద్దవంగర మండలానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు రూ. 64,07,424, రాయపర్తి మండలానికి చెందిన 22 మంది లబ్ధిదారులకు రూ. 22,02,552 విలువైన చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 22 మంది లబ్ధిదారులకు రూ. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 5:



పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు రూ. 2202552 విలువైన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అర్హులందరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలి,అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో రాయపర్తి మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కవల పిల్లల వైద్యం కోసం ఆర్థిక సహాయం స్వచ్ఛంద సేవకుడు శీతల రమేష్.



అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

ఎవరిది ఏ ఆపద వచ్చిన తనను అని భరోసా కల్పిస్తూ పేదలకు అండగా గెలుస్తున్నారు సి తల రమేష్ ఇప్పటికే బాన్స్వాడ నియోజకవర్గంలో ఎంతోమందికి తన మిత్రుల సహకారంతో ఆర్థిక సాయం అందించి ప్రాణాలు కాపాడాడు. తాజాగానిజామాబాద్ జిల్లా వర్ని మండలంమండలం జలాల్పూర్ గ్రామనికి చెందిన తిప్పరాం ఆనంద్ గౌడ్ , కవలపిల్లలు హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చాలా క్రిటికల్ పరిస్థితి లో ఉన్నారు,

చాలా బీద పరిస్థిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సేవకుడు శీతల రమేష్ స్పందించారు. తన మిత్రుల సహకారంతో కొంత నిధిని సమకూర్చి ఆ కవల పిల్లల వైద్యం కోసం అందజేశారు. పోతంగల్, కోటగిరి బీర్కూర్ మండలాల్లో సేవాకార్యక్రమాలు చేసే సీతలే రమేష్ డాక్టర్ కి జలాల్పూర్ గ్రామం లో ఉండే స్నేహితులు సీతలే రమేష్ కి చెప్పగానే సీతలే రమేష్ స్పందించి తన మిత్రుల నుంచి రాష్ట్ర సహాయాన్ని తీసుకొని కవల పిల్లలకు ఆరోగ్యం బాగుండడానికి అందజేశారు. స్వచ్ఛంద సేవకుడిగా శీతల రమేష్ ఎన్నో రక్త దానాలు, పేదవాళ్లకు ఆర్థిక సాయం అందించారు. వర్ని మండలం/జలాల్పూర్ గ్రామనికి వెళ్లి వారి బంధువులకు 45400 రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది. ఈ సేవ కార్యక్రమంలో

సమాజ సేవకుడు సీతలే రమేష్, బుర్ఖా శంకర్ గౌడ్ , కొయ్యడ శ్రీనివాస్ గౌడ్

సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్

గ్రామ యువకులు పాల్గొన్నారు.

# రేవల్లి కేజీబీవీ లో అవస్థలు.

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

రేవల్లి మండలంలోని కేజీబీవీలో ఈ మధ్యకాలంలో వరుసగా విద్యార్థులు ఇబ్బంది పడిన సంఘటనలు జరుగుతున్నాయి ఆరోపణలు వినిపిస్తున్నాయి కొన్ని రోజుల క్రితం కేజీ బీవీ లో వంట చేయడానికి వచ్చిన వంట మనసులు వంట సామాగ్రి వారి ఇంటికి తీసుకెళు న్నారు తెలుసుకున్న విద్యార్థులు శనివారం వంట మనుషులతో వాగివ్వాదానికి దిగారు దీంతో కేజీవీబీలో వంట చేస్తున్న పనివారు మధ్యాహ్నం విద్యార్థులకు వంట చేయకుండా ఇంటికి వెళ్లి పోయారు స్థానిక ఎంపీడీవో కీర్తన, తాసిల్దార్ సరస్వతి వంటమనుషులతో మాట్లాడి మళ్ళీ తీసుకెళ్లిన వారితో వంట చేశారు కానీ అప్పటికే నలుగురు విద్యార్థులు నీరసంతో స్పృహ తప్పి పడిపోయారు. విద్యార్థులను వెంటనే రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు విషయం తెలుసుకున్న జిసిడిఓ ఇందిరా మండల విద్యాధికారి ఎంఈఓ వరప్రసాద్ రావు ఆస్పత్రి వెళ్లి విద్యార్థులు మాట్లాడారు చికిత్స అనంతరం కేజీ బీవీ కి తీసుకెళ్లారు అక్కడ ఉన్న పరిస్థితులపై విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులకు వంట మనుషులకు హెచ్చరించారు విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు విద్యార్థులు తల్లిదండ్రులు అందరు కేజీబీవీ



దగ్గరికి చేరుకోవడంతో దాదాపు రాత్రి 8 గంటల వరకు కేజీబీవీ దగ్గర తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు వాడి వ్యాధి కొనసాగింది మండలం నుండి పలు రాజకీయ పార్టీ నేతలు అక్కడికి వచ్చి విద్యార్థులు మాట్లాడుతూ అనంతరం టిఆర్ఎస్ , కాంగ్రెస్ కొంత మాటలు యుద్ధం నెలకొంది మండల పోలీసులు ఎస్సై రజిత కేజీబీవీ దగ్గర చేరుకొని విద్యార్థులతో మాట్లాడి పరిస్థితులను అదుపు చేశారు జి సి డి సి ఓ ఉపాధ్యాయులకు స్పెషల్ ఆఫీసర్ జ్యోతి కి పలు సూచనలు ఇచ్చి ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా చూసుకోవాలని విద్యార్థులకు ఇబ్బంది



**విద్యార్థులతో మాట్లాడుతున్న మండలాధికారులు**

కలగకుండా ఉండాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరస్వతి ఎంపీడీవో కీర్తన ఎంఈఓ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఎత్తొండ సహకర సంఘం చైర్మన్ పదవి భాజపా పార్టీ అభ్యర్థి పేరు తెరపైకి రావడం పై ఆరు గ్రామాల రైతుల అసంతృప్తి




అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

దశాబ్దాలు కాలంగా కాంగ్రెస్ జెండా పట్టుకుని బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వారిని పక్కనపెట్టి ఇతర పార్టీల వ్యక్తులకు, బారాస పార్టీ నుంచి కాంగ్రెస్లకు చేరిన వ్యక్తులకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పెద్దపీట వెయ్యడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తోండ సహకార సంఘం లో గత పాలకులు, అధికారులు కలిసి కోట్ల రూపాయల నిధులు కాజేశారు. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు వారి ఆస్తులను జప్తి చేయాలని నోటీసులు కూడా జారీ చేశారు. వీరికంటే ముందు సహకార సంఘం అధ్యక్షులుగా పనిచేసిన కొత్త సోమశేఖర రావు సహకార సంఘం అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారు. ఆరు గ్రామాల రైతులు సహకార సంఘం అధ్యక్షులుగా పనిచేసిన కొత్త సోమశేఖర రావు ను మళ్లీ సహకార సంఘం అధ్యక్షులుగా నియమించాలంటూ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి కోరినప్పటికీ ఆయన సోమశేఖర్ రావులు కాకుండా, భాజపా పార్టీకి చెందిన కోనేరు సుబ్బారావు పేరును ఖరారు చేయడంపై ఆరు గ్రామాల రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కోనేరు సుబ్బారావు ఇంట్లో ఒక కొడుకు భాజపా పార్టీలో చురుకుగా పాల్గొంటు పార్టీ నుంచి బాన్సువాడ ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సన్నాహాలు కొనసాగిస్తున్నారు. మరో కుమారుడు బారాస ఉప సర్పంచ్ గా పనిచేస్తున్నారు. కానీ తండ్రి మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా చెప్పుకొని ఎత్తోండా సహకార సంఘం చైర్మన్గా పదవి పొందడానికి సిద్ధమవుతున్నారు . దీనికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అంగీకారం తెలపడంతో కోనేరు సుబ్బారావు చైర్మన్ పదవి దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులను బాన్సువాడ ఎమ్మెల్యే పక్కనపెట్టి ,ఇతరులకు చోటు కల్పించడం పట్ల నియోజకవర్గంలో ఆయన పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమౌతుంది. ఇప్పటికే కొన్ని సర్వేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి పై నియోజకవర్గంలో తీవ్రంగా వ్యతిరేకత నెలకొందని వెల్లడిస్తుంది. అయినప్పటికీ ఆయన మనసు మార్చుకోలేక తనకు ఇష్టం వచ్చిన వారికి సహకార సంఘం చైర్మన్ నామినేట్ పోస్టులు అప్పగిస్తున్నారు. కొన్నేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం పట్ల ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంతో సంబరపడ్డారు. కానీ చీమలు కట్టిన పుట్టలో పాము చొరబడినట్లు, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పక్కన పెట్టి బారాస పార్టీల నుంచి కాంగ్రెస్లోకి దూరిన, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్టించుకోకుండా, తన అనుచరులకు పెద్దపీట వేయడం పట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయన పనితీరుపై మండిపడుతున్నారు. అందర్నీ కలుపుకొని తిరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినప్పటికీ, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ,ఆయనతోపాటు కాంగ్రెస్లో చేరిన బారాస నాయకులకే ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల, బాన్స్వాడ నియోజకవర్గంలో పాత కాంగ్రెస్ సీనియర్ నాయకులు పార్టీకి దూరంగా ఉండిపోతున్నారు. దీనివల్ల రానున్న శాసనసభ ఎన్నికల్లో బాన్స్వాడ నియోజకవర్గంలో తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ఆరు గ్రామాల రైతులు కొత్త సోమశేఖర రావు నుఎత్తోండా సహకార సంఘం చైర్మన్ పదవి ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వారి ఆదేశాలను పక్కనపెట్టి నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వ్యక్తి, అంతేకాకుండా మహారాష్ట్ర లో 20 ఏళ్లు స్థిరపడ్డ ,కోనేరు సుబ్బారావు సహకార సంఘం చైర్మన్ పదవి ఇవ్వడానికి బాన్స్వాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మద్దతు ప్రకటించడం ఆయనకే సహకార సంఘం చైర్మన్ పదవి ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఈ విషయంలో ఆరు గ్రామాలకు రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న

ప్పటికీ, కొత్త సోమశేఖర రావు చైర్మన్ పదవి ఇస్తే తన మాటకు విలువ ఇవ్వడని అదే , ఉద్దేశపూర్వకంగ గ్రామంలో ఓటులేని వ్యక్తి, అంతేకాకుండా ఒక ఇంట్లో మూడు పార్టీల వ్యక్తులు ఉన్న కుటుంబం నుంచి చైర్మన్ పదవి ఇవ్వడానికి సిద్ధమయ్యారు. కోనేరు సుబ్బారావు చైర్మన్ పదవి ఇస్తే రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పందించి దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్న వ్యక్తులకు చైర్మన్ పదవి ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

## జగిత్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి - రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**-భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలి - మంత్రి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గోదావరి పుష్కరాలు2027 పై జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు2027ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

ధర్మపురి, కోటిలింగాల తదితర పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

జగిత్యాల జిల్లాలో గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తుల రాక భారీగా ఉండే అవకాశం ఉన్నందున రహదారులు, ఘాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య సేవలు, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ధర్మపురి పుష్కర ప్రాంతంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి పలు శాఖలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, మొత్తం రూ. 226.41 కోట్ల మేర వివిధ శాఖల పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ఎండోమెంట్స్, ఇరిగేషన్, పీఆర్ఈడీ, ప్రజారోగ్యం, నీటి సరఫరాపారిశుధ్యం, టూరిజం, ఆర్అండ్బీ, విద్యుత్ శాఖలకు సంబంధించిన పనులు వివరాలు సంబంధిత అధికారులు వివరించారు.

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో బోర్నపెల్లి, కమ్మునూరు, చిత్రవేణి గూడెం మరియు గోదావరి పరివాహక ప్రాంతంలో కూడా గోదావరి పుష్కర స్నానాలకు వచ్చే ప్రజలకు, భక్తులకు కావలసిన వసతులు, పుష్కఘాట్లు, రోడ్లు, విద్యుత్ పనులను వేగవంతం చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు2027ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని పుష్కర ఘాట్లు, రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, వైద్య, పోలీస్ తదితర ఏర్పాట్లను సమగ్రంగా చేపడుతున్నామని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ధర్మపురి, వెల్గటూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, బీర్పూర్, రాయికల్ మండలాల్లోని పుష్కర ఘాట్లకు సంబంధించి ఇప్పటికే ఉన్న మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు.

ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాల్లో ఘాట్ల అభివృద్ధికి ఇరిగేషన్ శాఖ ద్వారా పనులు చేపడుతున్నామని, ధర్మపురి వద్ద 470 మీటర్ల మేర కొత్త ఘాట్లు, కోటిలింగాల వద్ద 210 మీటర్ల మేర కొత్త ఘాట్లకు సంబంధించిన పనులు మంజూరయ్యాయని తెలిపారు.

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, కోటిలింగాల ఆలయాల అభివృద్ధి, పునరుద్ధరణ పనులకు ఎండోమెంట్స్ శాఖ ద్వారా చెరో రూ. 10 కోట్ల చొప్పున నిధులు మంజూరై పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.

భక్తుల సౌకర్యార్థం ధర్మపురి మున్సిపాలిటీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 15 కోట్ల మేర పనులు చేపడుతున్నామని, అదేవిధంగా నీటి సరఫరా, పారిశు ధ్య సౌకర్యాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.

పుష్కరాల సమయంలో భారీగా తరలివచ్చే భక్తుల భద్రతకు అవసరమైన పోలీస్ బందోబస్తు, వైద్య శిబిరాలు తదితర అంశాలకు కూడా ప్రభుత్వానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు.

పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా చేపట్టిన ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన పుష్కర అనుభవం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్ష లో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, పంచాయతీ రాజ్, రోడ్డు భవనాల శాఖ అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం , అక్టోబర్,06, 2026
www.trinetnews.com

# మరణించిన కుటుంబానికి ఆర్థిక చేయూత.



అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఫత్తేపురం గ్రామానికి చెందిన గూడెల్లి రియాన్ శ్రీహస్ ఇటీవల మృతి చందగా తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కన్న మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేనా రెడ్డి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేల నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని అందించారు.

అనంతరం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు ఫత్తేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి, ఉపసర్పంచ్ కొండ సతీష్ ,వెన్నం సోమిరెడ్డి, వార్డు సభ్యులు పల్లె రవి ,ఎడ్ల పద్మా ,వెంకన్న యాకన్న ,రూపవతి యుగంధర్ ఎర్రం రాజు యాదవ్, దామోదర్ చరణ్ ,యాకన్న, కాశి ,యాకన్న గూడెం వెంకన్న ,శివరాత్రి అనిల్ , బోధ పెల్లి అన్వేష్, పాతూరి సందీప్ రెడ్డి గ్రామ ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి బోగీబీల్ నుంచి బంగ్లాదేశ్‌కు అంతర్జాతీయ సరుకు రవాణా

దిబ్రుగఢ్/న్యూఢిల్లీ, అక్టోబర్ 5, ట్రైనెట్ న్యూస్:

అస్సాంలోని దిబ్రుగఢ్ జిల్లా బోగీబీల్ టెర్మినల్ నుంచి బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు 540 మెట్రిక్ టన్నుల మెథనాల్‌తో బయలుదేరిన బార్జ్‌ను కేంద్ర ఓడరేవులు, నౌకాయాన, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. 'డీఎల్‌బీ పట్కాయ్' నౌకను 'కుషల్ కన్వర్' టగ్ లాగింది. అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మ వర్చువల్‌గా కార్యక్రమంలో పాల్గొన్నారు.

1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎగువ అస్సాం నుంచి విదేశీ ఓడరేవుకు సరుకు రవాణా కావడం ఇదే తొలిసారి. దిబ్రుగఢ్ నదీ రేవు మూతపడిన దాదాపు 70 ఏళ్ల తర్వాత ఈ ప్రయాణం తిరిగి ప్రారంభమైంది.

నామ్‌రూప్‌లో ప్రభుత్వ రంగ సంస్థ అస్సాం పెట్రోకెమికల్స్ లిమిటెడ్ (ఏపీసీఎల్) ఉత్పత్తి చేసిన మెథనాల్‌ను ఢాకాలోని పాంగావ్ పోర్టుకు తరలిస్తున్నారు. బ్రహ్మపుత్ర నదిపై జాతీయ జలమార్గం--2లో సుమారు 768 కిలోమీటర్లు ప్రయాణించి భారత్--బంగ్లాదేశ్ సరిహద్దుకు చేరుకున్నాక, ఇండో--బంగ్లాదేశ్ ప్రోటోకాల్ మార్గం మీదుగా నౌక ముందుకు సాగుతుంది. బోగీబీల్ నుంచి ఢాకా సమీపంలోని నారాయణ్‌గంజ్ వరకు మొత్తం 1,300 కిలోమీటర్లు ప్రయాణించనుంది.

ఈ ప్రయాణం ద్వారా ఈశాన్య భారతాన్ని అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించే వాణిజ్య సరుకు రవాణా మార్గంగా బ్రహ్మపుత్రను అభివృద్ధి చేయగలమా అన్నది పరీక్షించనున్నారు. బంగ్లాదేశ్‌కు మెథనాల్ రవాణాను క్రమం తప్పకుండా చేపట్టాలని యోచిస్తున్నారు. బోగీబీల్, ధుబ్రిలలో ఇటీవల కస్టమ్స్, ఇమిగ్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ఈ రవాణా సాధ్యమైంది.

"మా తాతముత్తాతలు దిబ్రుగఢ్ ఘాట్‌లో స్టీమర్ విజిల్ శబ్దం వింటూ పెరిగారు. 70 ఏళ్లుగా ఆ శబ్దం ఆగిపోయింది; నౌకల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రోజు దిబ్రుగఢ్ నుంచి ప్రపంచానికి మరోసారి నౌక బయలుదేరింది. నది ఎప్పుడూ మనల్ని నిరాశపరచలేదు. దశాబ్దాలుగా దాన్ని పునరుద్ధరించాలనే సంకల్పమే కొరవడింది" అని సోనోవాల్ అన్నారు.

ఇది అస్సాంకు గర్వకారణమైన రోజని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ అన్నారు. "నామ్‌రూప్‌లో తయారైన అస్సాం ఉత్పత్తి, అస్సాం నదిపైనే అంతర్జాతీయ మార్కెట్‌కు చేరుతోంది. ఈశాన్య ప్రాంతం ఇక సరిహద్దు ప్రాంతం కాదు; తూర్పు దేశాలకు భారత్ ప్రవేశద్వారం" అని పేర్కొన్నారు.



"ఇది తొలి ప్రయాణం మాత్రమే, చివరిది కాదు. అస్సాం యువతకు నేను చెప్పేది ఒక్కటే---ఈ నదితో కలిసి కలలు కనండి. ప్రపంచం ఇక దూరంలో లేదు; నదీ ప్రవాహం దిగువన ఉంది" అని సోనోవాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో "భారత టీ రాజధాని"గా పేరొందిన దిబ్రుగఢ్ తన పూర్వపు నదీ రేవు వైభవాన్ని తిరిగి పొందుతోందన్నారు. చారిత్రక వారసత్వాన్ని గౌరవిస్తూ ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. "1956లో మూగబోయిన స్టీమర్ విజిల్ మళ్లీ వినిపిస్తోంది" అని వ్యాఖ్యానించారు.

తూర్పు భారతదేశంలోని రద్దీగా ఉండే నదీ రేవుల్లో ఒకటిగా దిబ్రుగఢ్‌కు గతంలో పేరుండేది. 1856 నాటికే అప్పటి కలకత్తా నుంచి ప్రభుత్వ స్టీమర్లు దిబ్రుగఢ్‌కు చేరేవి. 1882లో దిబ్రుగఢ్ స్టీమర్ ఘాట్ నుంచి దిబ్రూ--సాదియా రైల్వే సేవలు ప్రారంభమయ్యాయి. 1913 నాటికి బ్రహ్మపుత్రపై రోజూ స్టీమర్లు రాకపోకలు సాగిస్తూ టీ, కలపతో పాటు ప్రయాణికులను కూడా తరలించేవి.

1947 దేశ విభజనతో ఆ మార్గం తెగిపోయింది. అస్సాం సరుకులు కలకత్తాకు చేరేందుకు తూర్పు పాకిస్థాన్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1950 భూకంపం దిబ్రుగఢ్ వద్ద నదీగర్భాన్ని మార్చింది. 1954లో దిబ్రుగఢ్ ఘాట్ నుంచి సాధారణ సరుకు బుకింగ్‌లు నిలిచిపోయాయి. టీ రవాణా రైల్వేకు మారడంతో 1956 అక్టోబర్ 15న ఘాట్‌ను మూసివేశారు. 1965 భారత్--పాకిస్థాన్ యుద్ధం సరిహద్దు నదీ వాణిజ్యాన్ని నిలిపివేసింది. 1972లో భారత్, బంగ్లాదేశ్ నదీ వాణిజ్య ప్రోటోకాల్‌పై సంతకాలు చేశాయి. 1988లో సాదియా నుంచి ధుబ్రి వరకు బ్రహ్మపుత్రలోని 891 కిలోమీటర్ల మేరను జాతీయ జలమార్గం--2గా ప్రకటించారు. అయితే ఈ మార్గంలో సాధారణ సరుకు రవాణా 2017 డిసెంబర్‌లోనే ప్రారంభమైంది; ఆ సమయంలో పాండు నుంచి ధుబ్రికి సిమెంట్ తరలించారు.

"దశాబ్దాల పాటు దిబ్రుగఢ్ వైభవం మసకబారింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నగరానికి దాని సముచిత స్థానాన్ని తిరిగి కల్పించేందుకు కృషి ప్రారంభించాం. బోగీబీల్ టెర్మినల్, కస్టమ్స్, ఇమిగ్రేషన్ కేంద్రాలు, 'జలవాహక్' పథకం కింద నిర్ణీత షెడ్యూల్‌తో నడిచే సరుకు సేవలు ఈ చారిత్రక పట్టణానికి ఆధునిక సదుపాయాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు అందిస్తున్నాయి. ఈ రోజు దిబ్రుగఢ్ నుంచి మరోసారి విదేశీ రేవుకు సరుకు బయలుదేరడంతో, పట్టణ గత వైభవం--భవిష్యత్తు ఆశలు ఒకే నదిపై కలుసుకున్నాయి" అని సోనోవాల్ అన్నారు.

ఇటీవలి సంవత్సరాల్లో ఈ మార్గంలో కార్యకలాపాలు పెరిగాయి. 2022 ఫిబ్రవరిలో టాటా స్టీల్ బార్జ్‌లు బంగ్లాదేశ్ మీదుగా పాండుకు చేరాయి. 2023లో 'ఎంవీ గంగా విలాస్' నౌక వారణాసి నుంచి బంగ్లాదేశ్ మీదుగా దిబ్రుగఢ్ వరకు ప్రయాణించింది. బోగీబీల్ ప్రయాణికులు, సరుకు రవాణా టెర్మినల్‌కు 2023 జూలైలో శంకుస్థాపన చేయగా, 2024 ఫిబ్రవరిలో ప్రారంభించారు. 'జలవాహక్' సరుకు రవాణా ప్రోత్సాహక పథకం 2024 డిసెంబర్‌లో ప్రారంభమైంది.

కేంద్ర ఓడరేవులు, నౌకాయాన, జలమార్గాల శాఖ గణాంకాల ప్రకారం, జాతీయ జలమార్గాలపై సరుకు రవాణా 2013--14 ఆర్థిక సంవత్సరంలో 1.8 కోట్ల మెట్రిక్ టన్నుల నుంచి 2025--26లో 21.8 కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగింది. జాతీయ జలమార్గం--2 అభివృద్ధి, పాండులో నౌక మరమ్మతు కేంద్రం, పాండు పోర్టుకు చివరి మైలు అనుసంధానం సహా ఈశాన్య ప్రాంత జలమార్గాల కోసం రూ.6,800 కోట్లకు పైగా పెట్టుబడులు పెడుతున్నారు.

"నదీ మార్గంలో తరలించే ప్రతి టన్ను సరుకు ఇంధన వినియోగాన్ని, హైవేలపై ట్రక్కుల సంఖ్యను తగ్గిస్తుంది" అని సోనోవాల్ అన్నారు. ప్రాంతీయ జలమార్గాల అనుసంధానం కోసం బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్, మయన్మార్‌లతో భారత్ కలిసి పనిచేస్తోందని తెలిపారు.

ఈ ప్రయాణాన్ని భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ), అస్సాం పెట్రోకెమికల్స్, కొచ్చిన్ బంకర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బంగ్లాదేశ్ భాగస్వాములు సమన్వయం చేశారు.

అస్సాం రాష్ట్ర మంత్రులు చరణ్ బోరో, బిమల్ బోరా, సుశాంత బోర్గోహైన్, రాజ్యసభ సభ్యుడు తెరాష్ గోవాలా కార్యక్రమానికి హాజరయ్యారు. దిబ్రుగఢ్ ఎమ్మెల్యే ప్రశాంత ఫుకన్, ఖోవాంగ్ ఎమ్మెల్యే చక్రధర్ గొగోయ్‌తో పాటు ఐడబ్ల్యూఏఐ చీఫ్ ఇంజినీర్ ఏ.కె. బన్సల్, ఏపీసీఎల్ చైర్మన్ బికుల్ చంద్ర దేకా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి.జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.





అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి దరఖాస్తుకు పరిష్కార మార్గం చూపే విధంగా ప్రత్యేక అధికారులు సంబంధిత విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ , వెనుకబడిన తరగతులు, మైనారిటీ, తదితర అన్ని సంక్షేమ వసతి గృహాల నిర్వహణలో ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉదయం బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం, స్నాక్స్, తదితర అన్ని సౌకర్యాలు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ శానిటేషన్, న్యూట్రీషియన్, ఎడ్యుకేషన్ లపై పిల్లల్లో ఆసక్తి అవగాహన వచ్చే విధంగా తరగతులు నిర్వహించాలని సూచించారు.

ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు డైట్ మెనూకు సంబంధించి ఫోటోలు సంబంధిత వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయాలని సూచించారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిత్యవసర వస్తువులను సరఫరా చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టబద్రులు ప్రభుత్వ ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ముందుగా అధికారులు సిబ్బంది తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు.

జిల్లాలోని అన్ని విభాగాల ఉద్యోగులు ముఖచిత్ర హాజరు ఆన్లైన్ ద్వారా నిర్వహించే మీ ప్రమాణం యాప్ లో నమోదు చేసుకొని ముఖ చిత్ర హాజరులు వేయాలని కలెక్టర్ తెలిపారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్న వారు వివరాలు,

ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన గుండాల మంగమ్మ వారి బందువుల యొక్క పట్టాదారు పాసుపుస్తకాలు గత వేసవిలోని విపరీతమైన ఎండలకు తమ గుడెసెలకు ప్రమాదవశాత్తుగా అంటుకున్న మంటలలో కాలిపోయాయని ఇదే అదనుగా వేరే వ్యక్తులు తమ పేరు మీద ఉన్న భూమిని వారిపై పట్టా చేసుకున్నారని అట్టి వారి పేర్ల మీద ఉన్న తమ భూమిని రద్దు చేసి తమ పేర్ల మీద పట్టా పాసు పుస్తకాలు ఇప్పించాలని కోరారు.

కేసముద్రం మండలం భూక్యారాం తండాకు చెందిన రమేష్ తమకు కేటాయించిన ఇంటి స్థలంలో కట్టుకున్న ఇంటికి ఇంటి నెంబర్ ను కేటాయించాలని కోరారు.

గూడూరు మండలం మాట్వాడ కు చెందిన తోలెం సౌజన్య ఒంటరి మహిళ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని చాలా రోజులు అవుతుందని తనకు ఒంటరి మహిళ పెన్షన్ ఇప్పించాలని కోరారు.

జిల్లావ్యాప్తంగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలాల వారిగా 110, డివిజనల్ స్థాయి లో 9, జిల్లా కేంద్రంలో 146, దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు, అట్టి దరఖాస్తుల పరిష్కారం నిమిత్తం కొన్ని తక్షణమే పరిష్కరించి, మరికొన్ని సంబంధిత విభాగాల వారికి సిఫారసు చేయడం జరిగిందని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, అన్ని విభాగాల సంబంధిత అధికారులు.

కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాలతొ



అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)




నందిపేట్ మండల కేంద్రంలో నందిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు దూద వెంకటేష్ గారి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించి జజుజ ్ఞనేష్ కుమార్ గారు రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దహనం చేసి నినాదాలు చేసిన నందిపేట్ మండల కాంగ్రెస్ కమిటీ మరియు మిత్ర ప్రక్షాలుఈ కార్యక్రమంలో నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూద వెంకటేష్, నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిప్పెర సాయిరెడ్డి, నందిపేట్ టౌన్ అధ్యక్షుడు కాంతం చిన్నయ్య, నందిపేట్ మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, నందిపేట్ మండల మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్‌తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, కాంగ్రెస్ నాయకులు ఐలాపురం సుదర్శన్ గారు సొసైటీ మాజీ చైర్మన్ మోహన్ రావు గారు లోకా హనుమాన్లు గారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూజగానిపల్లె చెరువులో అక్రమ ఇసుక తవ్వకాలు







**ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత.. చెరువులో ఇసుక దందా**
**అక్రమ ఇసుక రవాణాకు పూజగానిపల్లి చెరువు అడ్డా**
**చెరువు పరిరక్షణపై అధికారుల దృష్టి సారించాలి: స్థానిక ప్రజల డిమాండ్**

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)

అన్నమయ్య జిల్లా పుంగనూరు మండలం భీమగానిపల్లె పంచాయతీ పరిధిలోని పూజగానిపల్లె చెరువులో అక్రమ ఇసుక రవాణా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పుంగనూరు నుండి మదనపల్లె జాతీయ రహదారి పక్కనే ఉన్న చెరువులో జెసిపిలతో మట్టిని తవ్వి, మోటార్లతో నీటిని తోడి వడపోసి ఇసుకగా మార్చి తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఈ ఇసుకను భవన నిర్మాణదారులకు విక్రయిస్తూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని చెరువుల్లో నీటి నిలువలో తగ్గుతున్న నేపథ్యంలో. రైతులు సాగునీటి కోసం, పశువులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న తరుణంలో చెరువు నీటిని ఇసుక తయారీకి వినియోగించడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా తాత్కాలికంగా పనులు నిలిపివేసి, తిరిగి కొనసాగిస్తున్నారని స్థానిక ప్రజలు రైతులు వాపోతున్నారు. పూజ గాని పల్లి చెరువులో జరుగుతున్న తవ్వకాలు, మట్టి తరలింపు, నీటి వినియోగంపై రెవెన్యూ, గనుల శాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

# అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలిజిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)



పాత జాబితాలో పేరు ఉన్న కొత్తగా నిర్దేశిత విధానంలో దరఖాస్తు తప్పనిసరి.

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి.

అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.

సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం ప్రజావాణి కార్యక్రమంలో వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పట్టభద్రులైన ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకోవడంపై జిల్లాస్థాయి అధికారులు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం వెలువరించిన నియమ నిబంధనలు, దరఖాస్తు చేసే విధానం, గడువు, తదితర వివరాలను కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రజావాణి లో పాల్గొన్న అధికారులకు క్లుప్తంగా వివరించారు.

ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా ఫారం-18 దరఖాస్తులు సమర్పించేలా సహకరించాలని తెలిపారు. 01-11-2023 నాటికి కనీసం 3 సంవత్సరాల డిగ్రీ పూర్తి చేసి అర్హత కలిగిన అభ్యర్థులు ఫారం -18 దరఖాస్తును ఏ ఈ ఆర్ ఓ లకు (లేదా) నియమిత అధికారికి సమర్పించాలన్నారు.

దరఖాస్తుతో పాటు విద్యార్హతకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు, అవసరమైన ఇతర పత్రాలను జత చేయాలని సూచించారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్[https://ceotelangana.nic.in/]ను సందర్శించవచ్చని తెలిపారు.

పట్టభద్రుల ఓటరు జాబితాల నూతన తయారీ ప్రక్రియలో భాగంగా, ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు సైతం నిర్దేశిత విధానం ప్రకారం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

పాత ఓటరు జాబితాలో పేరు ఉండటం ఒక్కటే ప్రస్తుత ప్రక్రియలో నమోదుకు సరిపోదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం , అక్టోబర్,06, 2026
www.trinetnews.com

# శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



**తిరుమల, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 05:**

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు మరో వారం రోజుల గడువు మాత్రమే ఉన్న నేపథ్యంలో టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వివిధ విభాగాల ఏర్పాట్లపై సోమవారం అన్నమయ్య భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, టీటీడీ జేఈవోలు డాక్టర్ శరత్, ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో, మురలీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో ముద్దాడ రవిచంద్ర

మాట్లాడుతూ, సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరిగిన తొమ్మిది రోజుల సాలకట్ల బ్రహ్మోత్సవాలను భక్తులకు అనుకూలంగా, ప్రశాంత వాతావరణంలో శ్రీవారి దర్శనం కల్పించేలా పటిష్టమైన ఏర్పాట్లతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇందుకు అన్ని విభాగాలు, పోలీసు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం ప్రధాన కారణమని, ఇదే సమన్వయ స్ఫూర్తిని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లోనూ కొనసాగించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో వరుస సెలవులు, పెరటాసి మాసం నేపథ్యంలో గతంతో పోలిస్తే సుమారు 25 నుంచి 30 శాతం అధికంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు ఈవో తెలిపారు. ఈ మేరకు పెరిగే భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని విభాగాలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించి, ఏ అంశాలు సక్రమంగా అమలయ్యాయి, భక్తులకు ఏ ఏర్పాట్లు మరింత అనుకూలంగా నిలిచాయి, ఎక్కడైనా చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నాయా, వాటిని ఎలా సరిదిద్దుకోవాలనే అంశాలపై చర్చించినట్లు ఈవో తెలిపారు. గుర్తించిన లోటుపాట్లను నవరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

భక్తుల సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ లాజిస్టిక్స్, అన్నప్రసాదం, వైద్య ఆరోగ్యం, పారిశుధ్యం, రవాణా తదితర అన్ని విభాగాల్లో అవసరమైన ఏర్పాట్లు ఇప్పటికే చేపట్టినట్లు తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు ప్రశాంతంగా శ్రీవారి దర్శనం చేసుకుని, వాహన సేవలను వీక్షిస్తూ ఆధ్యాత్మిక అనుభూతిని పొందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఈవో సూచించారు. భక్తులందరూ తిరుమలకు విచ్చేసి ప్రశాంతంగా శ్రీవారి దర్శనం చేసుకుని, వాహన సేవల్లో పాల్గొని మంచి ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలని టీటీడీ ఈవో కోరారు. ఈ సమావేశంలో అన్నప్రసాదం, పారిశుధ్యం, శ్రీవారి సేవకులు, వైద్య సేవలు, రవాణా, పుష్పాలంకరణలు, విద్యుత్ అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎస్వీబీసీ ప్రసారాలు, టీటీడీ విజిలెన్స్, పోలీసుల భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. టీటీడీలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, పోలీసు, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో.. విద్యుత్ వినియోగదారులపై రూ.5,420 కోట్ల భారం

## నవంబర్ బిల్లుల నుంచి ట్రూ-అప్ వసూలు..

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:**

తెలంగాణ విద్యుత్ వినియోగదారులపై మరో ఆర్థిక భారం పడనుంది. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన విద్యుత్ కొనుగోలు, ఆదాయ ట్రూ-అప్ మొత్తాల్లో రూ.7,635.22 కోట్లను టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ ద్వారా వసూలు చేసేందుకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) మార్గాన్ని ఖరారు చేసింది. ఇందులో వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను రైతుల నుంచి వసూలు చేయకుండా ప్రభుత్వం నుంచి రాబట్టాలని ఆదేశించింది. మిగిలిన రూ.5,420.23 కోట్లను ఇతర అర్హత కలిగిన విద్యుత్ కనెక్షన్ల నుంచి వసూలు చేయాలని నిర్ణయించింది. టీజీఈఆర్సీ చైర్మన్ డాక్టర్ జస్టిస్ దేవరాజు నాగార్జున, సభ్యులు రఘు కంచర్ల, చెరుకూరి శ్రీనివాసరావులతో కూడిన కమిషన్ సోమవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 2026 మార్చి 30న ఇచ్చిన ఉత్తర్వుల్లో వసూలు విధానాన్ని తరువాత నిర్ణయిస్తామని పేర్కొన్న కమిషన్.. తాజా ఉత్తర్వులతో ఆ విధానాన్ని ఖరారు చేసింది.



**రూ.7,635 కోట్ల ట్రూ-అప్**

2022-23 సంవత్సరానికి విద్యుత్ కొనుగోలు ట్రూ-అప్ కింద రూ.5,186.29 కోట్లు నిర్ణయించారు. ఇందులో టీజీఎస్‌పీడీసీఎల్ వాటా రూ.3,329.97 కోట్లు, టీజీఎన్‌పీడీసీఎల్ వాటా రూ.1,856.32 కోట్లు. 2023-24 సంవత్సరానికి ఆదాయ ట్రూ-అప్ రూ.2,448.93 కోట్లు కాగా.. టీజీఎస్‌పీడీసీఎల్‌కు రూ.2,335.45 కోట్లు, టీజీఎన్‌పీడీసీఎల్‌కు రూ.113.48 కోట్లు ఉన్నాయి. మొత్తంగా రెండు డిస్కంలకు కలిపి రూ.7,635.22 కోట్లుగా తేలింది.

**రైతులపై భారం లేదు**

వ్యవసాయ రంగానికి సంబంధించి రెండు ఆర్థిక సంవత్సరాల్లో కలిపి రూ.2,214.99 కోట్ల ట్రూ-అప్ ఉన్నట్లు కమిషన్ గుర్తించింది. ఇందులో టీజీఎస్‌పీడీసీఎల్ పరిధిలో రూ.1,442.49 కోట్లు, టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో రూ.772.50 కోట్లు ఉన్నాయి. ఉచిత విద్యుత్ విధానాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మొత్తాన్ని రైతుల నుంచి వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. బదులుగా ఈ మొత్తాన్ని ప్రభుత్వం నుంచి రాబట్టేందుకు డిస్కంలు చర్యలు చేపట్టాలని ఆదేశించింది.

**నవంబర్ నుంచే వసూళ్లు**

ఇతర కేటగిరీల వినియోగదారుల నుంచి వసూలు చేయాల్సిన రూ.5,420.23 కోట్లలో టీజీఎస్‌పీడీసీఎల్ వాటా రూ.4,222.93 కోట్లు, టీజీఎన్‌పీడీసీఎల్ వాటా రూ.1,197.30 కోట్లు. ఈ వసూళ్లు 2026 నవంబర్‌లో జారీ చేసే కరెంట్ బిల్లుల నుంచే ప్రారంభం కానున్నాయి. మొదటి నెలలో యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత నెలల నుంచి యూనిట్‌కు 50 పైసలు చొప్పున ట్రూ-అప్ రికవరీ చేయాలని కమిషన్ నిర్ణయించింది. వినియోగదారుడి 2022-23, 2023-24 సంవత్సరాల వినియోగాన్ని ఆధారంగా చేసుకుని నెలవారీ బిల్లింగ్ పరిమాణాన్ని నిర్ణయిస్తారు.

**29 నెలలు.. 26 నెలలు**

టీజీఎస్‌పీడీసీఎల్ పరిధిలో 29 బిల్లింగ్ నెలలు, టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో 26 బిల్లింగ్ నెలల్లో ఈ మొత్తాన్ని రాబట్టేలా కమిషన్ వ్యవధిని నిర్దేశించింది. అయితే ఏ వినియోగదారుడి నుంచి అయినా అతని 2022-23, 2023-24 సంవత్సరాల వినియోగానికి సంబంధించిన ట్రూ-అప్ మొత్తాన్ని మించి వసూలు చేయరాదని స్పష్టం చేసింది. Microsoft Word - Final Order 29092026 V7.docx.pdf

**బిల్లులో ప్రత్యేకంగా చూపాలి**

ట్రూ-అప్ ఛార్జీని సాధారణ విద్యుత్ బిల్లులో కలిపేయకుండా ప్రత్యేక అంశంగా చూపించాలని టీజీఈఆర్సీ ఆదేశించింది. ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం, ఎంత నెలవారీ వినియోగంపై లెక్కించారో, ఏ రేటును వర్తింపజేశారో బిల్లులో స్పష్టంగా పేర్కొనాలి. ఒక బిల్లింగ్ నెలలో రెండు ఆర్థిక సంవత్సరాల రికవరీ ఉంటే.. రెండింటినీ విడివిడిగా చూపాలి.

మొదటి ట్రూ-అప్ ఛార్జీ బిల్లు జారీకి ముందు టీజీడిస్కంలు తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో ఒక్కో విస్తృత ప్రచారం ఉన్న దినపత్రికలో నోటీసు ఇవ్వాలని కూడా కమిషన్ ఆదేశించింది. వసూలు విధానం, రేటు, వ్యవధిని అందులో వివరించాలి.

**సుప్రీంకోర్టు మార్గదర్శకాల నేపథ్యంలో..**

ట్రూ-అప్ వసూళ్ల నిర్ణయం తీసుకునేటప్పుడు సుప్రీంకోర్టు, ఏపిటీఈఎల్ ఇచ్చిన మార్గదర్శకాలను కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. టారిఫ్ సాధ్యమైనంత వరకు వ్యయానికి అనుగుణంగా ఉండాలని, రెగ్యులేటరీ ఆస్తుల భారం పరిమితంగా ఉండాలని, ఇప్పటికే ఉన్న రెగ్యులేటరీ ఆస్తులను గరిష్ఠంగా నాలుగేళ్లలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆదేశాలను ఉత్తర్వుల్లో ప్రస్తావించింది.

మొత్తానికి.. నవంబర్ నుంచి కరెంట్ బిల్లుల్లో కొత్త ట్రూ-అప్ ఛార్జీ కనిపించనుంది. వ్యవసాయ వినియోగదారులకు మాత్రం ప్రత్యక్ష భారం లేకుండా రూ.2,214.99 కోట్లను ప్రభుత్వం నుంచి రాబట్టే విధానాన్ని కమిషన్ ఖరారు చేసింది. మిగిలిన రూ.5,420.23 కోట్ల భారం ఇతర అర్హత కలిగిన వినియోగదారులపై పడనుంది.

# గంగాధర మండలం మధురానగర్ హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ ఎన్నిక



**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 05:**

మధురానగర్ లోని హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది మధురానగర్ హనుమాన్ ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు గా రాసురి మల్లారెడ్డి గౌరవ అధ్యక్షుడిగా చిరుత కిషన్ గొంటి లక్ష్మణ్ జనరల్ సెక్రెటరీ గంగాధర శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా గంగాధర పరుశురాం గంగాధర సుదర్శన్ క్యాషియర్ గొంటి సంజీవ్ కుమార్ మిగతా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# ఎల్‌నినో నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా స్వల్పకాలిక పంటల సాగును ప్రోత్సహించాలి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 5:**

రబీ (యాసంగి) 2026-27 కార్యాచరణ ప్రణాళికపై వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ మరియు వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, ఐ.ఏ.ఎస్. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వరికి ప్రత్యామ్నాయంగా, తక్కువ నీటితో సాగయ్యే స్వల్పకాలిక పప్పుధాన్యాలు, నూనె గింజల పంటలతో పాటు అధిక ఆదాయాన్నిచ్చే కూరగాయల పంటల సాగు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించి, పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా యాసంగి సీజన్‌కు సంబంధించిన సమీక్షా సమావేశాలు నిర్వహించలని అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. క్షేత్రస్థాయి నుంచి సేకరించిన అంశాలను క్రోడీకరించి, రబీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి నివేదించనున్నారు. క్షేత్రస్థాయి అధికారులు మరియు శాస్త్రవేత్తలు రైతులకు తక్కువ నీటితో పండే పంటల ఎంపిక, అనువైన విత్తన రకాలు, పంట యాజమాన్య పద్ధతులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.




అదేవిధంగా, వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో ఎరువుల కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. యాసంగి సీజన్‌కు సరిపడా ఎరువుల సరఫరా, ప్రస్తుత నిల్వల స్థితిగతులపై సమీక్షించి, రాబోయే సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐ.ఏ.ఎస్., ఉద్యానవన శాఖ సంచాలకులు డా. యాస్మీన్ బాషా, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు. వీరితో పాటు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, అంతర్జాతీయ అర్ధ-శుష్క ఉష్ణమండల పంటల పరిశోధనా సంస్థ (ఇక్రిశాట్), కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ (క్రిడా), భారత వాతావరణ శాఖ (ఐఎండీ ), భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్ ), భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (ఐఐఎంఆర్ ), భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ (ఐఐఓఆర్ ), ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయాల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**- గత మూడేళ్లలో విద్యుత్ శాఖ పరిధిలో 445 మందికి పైగా కారుణ్య నియామకాలు**
**- ఏపీఈపీడీసీఎల్‌లో 43 మంది అర్హులకు నియామక పత్రాలు అందజేత**
**- త్వరలో లైన్‌మెన్ పోస్టుల భర్తీకి చర్యలు**
**- విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి**
**- 1912 కాల్ సెంటర్‌ను పరిశీలించి వినియోగదారులతో స్వయంగా మాట్లాడిన మంత్రి**

**విశాఖపట్నం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 05:**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలిచి, వారి కుటుంబ సభ్యులకు త్వరితగతిన కారుణ్య నియామకాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సంస్థలో అర్హులైన 43 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. కారుణ్య నియామకాల కోసం అర్హులైన కుటుంబాలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో గత రెండున్నర, మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న నియామకాలను వేగంగా పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. మూడు విద్యుత్ పంపిణీ సంస్థలతో పాటు ప్రసార, ఉత్పత్తి సంస్థల్లో కలిపి ఇప్పటివరకు 445 మందికి పైగా కారుణ్య నియామకాలు కల్పించామని చెప్పారు. ఉద్యోగిని కోల్పోయిన కుటుంబంలో కనీసం ఒకరికి ఉపాధి కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి భరోసా కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.విద్యుత్ శాఖలో మానవ వనరుల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. గ్రామ సచివాలయాల్లో ఇంధన సహాయకులుగా పనిచేస్తున్న సిబ్బందిని విద్యుత్ శాఖలోకి తీసుకోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6,500 నుంచి 7,000 మంది వరకు సిబ్బందిని సమకూర్చుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి పది రోజులకు ఒకసారి విద్యుత్ పరిస్థితి, సిబ్బంది, సేవల పంపిణీ తదితర అంశాలపై సమీక్షిస్తున్నారని తెలిపారు.

విద్యుత్ శాఖలో సహాయ ఇంజనీర్ పోస్టులను పెంచాలని కోరగా ముఖ్యమంత్రి 629 పోస్టులను ఒకేసారి మంజూరు చేశారని మంత్రి తెలిపారు. ఈ పోస్టులకు పరీక్ష పూర్తయిందని, ఫలితాలను పారదర్శకంగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచి, ధ్రువపత్రాల పరిశీలన అనంతరం త్వరితగతిన నియామకాలు చేపడతామని చెప్పారు. దాదాపు లక్ష మంది దరఖాస్తు చేసుకోగా సుమారు 85 వేల మంది పరీక్షకు హాజరయ్యారని, నియామక ప్రక్రియలో ఎలాంటి విమర్శలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత అవసరమని మంత్రి అన్నారు. 629 సహాయ ఇంజనీర్ పోస్టుల భర్తీ అనంతరం ముఖ్యమంత్రి అనుమతితో లైన్‌మెన్ పోస్టులను కూడా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా భవిష్యత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో పాటు పంపిణీ వ్యవస్థను కూడా బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో ప్రారంభమై పెండింగ్‌లో ఉన్న ఉపకేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయడంతో పాటు కొత్త ఉపకేంద్రాలు, ప్రసార వ్యవస్థ బలోపేతం, నగర ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ కేబులింగ్ వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ అందించడం ద్వారా పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపునకు విద్యుత్ శాఖ కీలకంగా పనిచేస్తోందన్నారు. ప్రజలు విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించేలా విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పగటి సమయంలో విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా రాత్రి వేళల్లో, అత్యధిక డిమాండ్ సమయంలో విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించవచ్చని తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంతో పాటు పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం నిర్వహించి పైకప్పులపై సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటును పెంచాలని సూచించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు విద్యుత్ చార్జీలను పెంచలేదని మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలోనూ విద్యుత్ చార్జీలు పెంచకుండా వ్యవస్థను బలోపేతం చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని పెంచడంతో పాటు హరిత విద్యుత్ ప్రసార మార్గాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

విద్యుత్ ఉద్యోగులు విధి నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. భద్రతా విధానాలు, విద్యుత్ సరఫరా నిలిపివేత ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాఖ సిబ్బందితో పాటు కాంట్రాక్టర్లు, ఇతర సాంకేతిక సిబ్బందికి కూడా భద్రతా విధానాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగం లేదా ఆర్థిక సహాయం అందించడం ద్వారా కొంత మేరకు అండగా నిలవగలిగినా, ఒక కుటుంబాన్ని కోల్పోయిన లోటును భర్తీ చేయలేమని, అందువల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలే అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

విద్యుత్ శాఖ ప్రజల దృష్టిలో అత్యుత్తమ సేవలు అందించే శాఖగా నిలవాలని, పారదర్శకత, బాధ్యతతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచాలని మంత్రి అధికారులను కోరారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కారుణ్య నియామకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి స్వయంగా కార్యక్రమానికి హాజరై నియామక పత్రాలు అందజేయడం అభినందనీయమన్నారు. హుద్‌హుద్ తుపాను సమయంలో విద్యుత్ శాఖ ప్రాధాన్యత స్పష్టంగా కనిపించిందని, ప్రస్తుతం భూగర్భ కేబులింగ్ సహా విద్యుత్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యుత్ శాఖకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, పార్లమెంటు ఇంధన కమిటీలో సభ్యుడిగా ఉన్న తనకు విద్యుత్ రంగంతో మరింత ప్రత్యక్ష సంబంధం ఏర్పడిందన్నారు. పగటి సమయంలో విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నూతనంగా ఉద్యోగాలు పొందిన వారు తమ వృత్తికి, కుటుంబానికి న్యాయం చేసేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, పి. విష్ణుకుమార్ రాజు, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, ఐఏఎస్, సంస్థ డైరెక్టర్లు టి.వి. సూర్యప్రకాష్, టి. వనజ, ఎస్. హరిబాబు, సీజీఎంలు, ఎస్ఈలు, ఇతర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**1912 కాల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి**

అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఏపీఈపీడీసీఎల్ 1912 కాల్ సెంటర్‌ను సందర్శించి దాని పనితీరును పరిశీలించారు. వినియోగదారుల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వాటిపై సిబ్బంది స్పందిస్తున్న తీరు, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకుంటున్న సమయం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. కాల్ సెంటర్ సిబ్బంది వినియోగదారులతో మాట్లాడుతున్న తీరును స్వయంగా పరిశీలించిన మంత్రి, కొంతమంది వినియోగదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించి, నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులే కేంద్రబిందువుగా విద్యుత్ సేవలను మరింత మెరుగుపరచాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి పరిష్కరించే వరకు పర్యవేక్షించాలని సూచించారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## ఆపరేషన్ 'త్రిశూల్'లో వత్సవాయి పోలీసుల విస్తృత తనిఖీలు

**ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 05:**

వత్సవాయి రోడ్డు భద్రతను పరిరక్షించడంతో పాటు వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ 'త్రిశూల్'లిలో భాగంగా వత్సవాయి సెంటర్‌లో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. వత్సవాయి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్ తదితర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను పరిశీలించారు. వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ నిబంధనలు ఉల్లంఘించడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు.



అతివేగం ప్రాణాంతకమని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు సూచించారు. అలాగే మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రహదారి భద్రతకు వాహనదారులు పోలీసులకు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రత్యేక తనిఖీల్లో వత్సవాయి ఎస్సైతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్--జపాన్ సంయుక్త క్రెడిటింగ్ మెకానిజం కార్యాచరణ మాన్యువల్ విడుదల

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5, త్రినెట్ న్యూస్:**
భారత్--జపాన్ సంయుక్త క్రెడిటింగ్ మెకానిజం (జేసీఎం) కార్యాచరణ మాన్యువల్‌ను సెప్టెంబర్ 30న న్యూఢిల్లీలో జపాన్ రాయబారి కెయిచి ఒనో, అప్పటి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ కార్యదర్శి తన్మయ్ కుమార్ సంయుక్తంగా విడుదల చేశారు.
ఆధునిక తక్కువ కార్బన్ సాంకేతికతల వినియోగాన్ని ప్రోత్సహించడం, వాతావరణ ఆర్థిక వనరులను సమీకరించడం, సాంకేతిక సహకారాన్ని విస్తరించడం ఈ మెకానిజం లక్ష్యాలు. భారత్‌లో ఉద్గారాల తగ్గింపు, తొలగింపు చర్యలకు మద్దతు ఇవ్వడంతో పాటు, సుస్థిర అభివృద్ధికి తోడ్పడటం మరియు అంతర్జాతీయ కార్బన్ మార్కెట్లలో పారదర్శకత, విశ్వసనీయతను పెంపొందించడం కూడా దీని ఉద్దేశం.
పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 6.2 కింద భారత్--జపాన్ ద్వైపాక్షిక సహకారాన్ని అమల్లోకి తీసుకురావడంలో ఈ మాన్యువల్ విడుదల కీలక ముందడుగు. 2025 ఆగస్టు 7న సహకార అవగాహన ఒప్పందం (ఎంఓసీ)పై సంతకాలు, 2026 జూన్ 8న అమలు నియమావళి (ఆర్ఓఐ) ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ మాన్యువల్ రూపొందింది.
సంస్థాగత సన్నాహాల దశ నుంచి క్షేత్రస్థాయి అమలు దిశగా ఇరు దేశాల సహకారం సాగుతోందని ఈ పరిణామం సూచిస్తోంది. ప్రాజెక్టు ఆలోచన పత్రం సమర్పణ నుంచి జేసీఎం క్రెడిట్ల జారీ, అధికారిక అనుమతుల వరకు ప్రాజెక్టు పూర్తి చక్రానికి సంబంధించిన స్పష్టమైన, పారదర్శకమైన విధానాలను మాన్యువల్‌లో వివరించారు.

# రూ.2 లక్షల లంచం డిమాండ్.. ఏసీబీకి చిక్కిన డీఎంహెచ్‌వో స్వర్ణకుమారి




**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 05:**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి (డీఎంహెచ్‌వో) స్వర్ణకుమారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుపడ్డారు. ఎల్బీనగర్‌లో లైసెన్స్ లేదంటూ మూసివేసిన ఓ ఫిజియోథెరపీ ఆస్పత్రిని తిరిగి తెరవడానికి ఆమె రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు ఏసీబీకి ఫిర్యాదు అందింది. ఆ రూ.2 లక్షల్లో భాగంగా రూ.లక్ష ఇవ్వాలని స్వర్ణకుమారి కోరినట్లు బాధితుడు ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం నిఘా పెట్టారు. బాధితుడు రూ.లక్షను హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు అందజేసినట్లు అధికారులు గుర్తించారు.

# విద్యార్థుల సమస్యలు గమనించి పరిష్కరించిన టిడిపి మండల కన్వీనర్ కటారి కొండ శ్రీనివాసులు.





**( కర్నూలు జిల్లా ఇంచార్జ్ ) , త్రినెట్ న్యూస్, అక్టోబర్ 5:**
ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి లో టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ ఆదేశాల మేరకు మొలగవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు రహదారిపై చెత్త, ముళ్లకంప చెట్లు పెరిగి విద్యార్థులు పాఠశాలకు వెల్ల డానికి ఇబ్బందిగా మారిన విషయం గమనించి మండల కన్వీనర్ కటారి కొండ శ్రీనివాసులు, టిడిపి నాయకులు గ్రామస్థులు వెంటనే స్పందించి, పారిశుద్ధ్య కార్మికులతో ముళ్ళ గంపలు చెత్త తొలగించే పనులను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలోటిడిపిమండల కన్వీనర్ కటారుకొండ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,మరియు టీడీపీ సీనియర్ నాయకులు మోక మల్లయ్య, డీలర్ అంజినయ్య,గోపిని గోపాల్ ఆలూరు మండలం కో క్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్, బంగి పరశురాముడు, యూనిట్ కన్వీనర్ షేక్షావలి, కమ్మ రామాంజనేయులు,గరిక భాష, పంచాయతీ సూపర్వైజర్ రామాంజనేయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్గానిక్ కూరగాయలతో మెరుగైన ఆరోగ్యం



**, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 5:**
ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఉండి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ప్రకృతి పద్ధతిలో పండించిన కూరగాయల స్టాల్ ఏర్పాటు చేశారు.
వివిధ రకాల కషాయాలు, ద్రావణాలతో పండించిన కూరగాయలు, రైసు అందుబాటులో ఉంచారు.
ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సుబ్బారావు, ఎల్-2 మల్లి ఇంచార్జ్ దుర్గ, బిఆర్పి ఓనర్ శ్రావణదుర్గం, ఐసిఆర్పి గాయత్రి పాల్గొన్నారు.రసాయనాలు లేకుండా పండించడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వారు తెలిపారు.ప్రతి సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ మరియు కలెక్టర్ ఆఫీస్ వద్ద స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు.సహజ పద్ధతిలో పండిన కూరగాయలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది.రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు.

# “ఎస్ ఆర్ కళ్యాణమండపం” డైరెక్టర్ శ్రీధర్ గాదె, శ్రీ ఐశ్వర్య లక్ష్మీ మూవీస్ బ్యానర్ ప్రొడక్షన్ నెం.3 సినిమా నుంచి టాలెంటెడ్ యాక్ట్రెస్ పూజిత పొన్నాడ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్

**ఈ చిత్రంలో నర్తకి పాత్రలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్న పూజిత పొన్నాడ**

**, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 5:**
“ఎస్ఆర్ కళ్యాణమండపం” చిత్రంతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించి దర్శకుడిగా ప్రతిభ చాటుకున్న డైరెక్టర్ శ్రీధర్ గాదె మరో కొత్త చిత్రాన్ని రూపొందిస్తున్నారు. శ్రీ ఐశ్వర్య లక్ష్మీ మూవీస్ బ్యానర్ పై ఆది సాయి కుమార్ తో చుట్టాలబ్బాయ్ వంటి ఫ్యామిలీ మూవీ, ఆనంద్ దేవరకొండతో “హైవే” వంటి యూనిక్ థ్రిల్లర్ మూవీని నిర్మించిన ప్రొడ్యూసర్ వెంకట్ తలారి తమ ప్రొడక్షన్ నెం.3గా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో “కమిటీ కుర్రోళ్లు” మూవీ ఫేమ్ ఈశ్వర్ రాచి రాజు హీరోగా నటిస్తుండగా, నందు, లిఖిత హీరోయిన్స్ గా నటిస్తున్నారు. పూజిత పొన్నాడ, సింధు కాసారం ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా రెగ్యులర్ షూటింగ్



జరుపుకుంటోంది.
ఈ చిత్రంలో నర్తకి క్యారెక్టర్ లో టాలెంటెడ్ యాక్ట్రెస్ పూజిత పొన్నాడ నటిస్తున్నారు. ఈ రోజు పూజిత పొన్నాడ బర్త్ డే సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ నర్తకి క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. రాజభవనంలో నర్తకిమణిగా ముస్తాబైన పూజిత పొన్నాడ లుక్ ఆకట్టుకుంటోంది. నటిగా ఆమెకు ఈ సినిమా మంచి గుర్తింపు తీసుకొస్తుందనే అంచనాలు ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ తో ఏర్పడుతున్నాయి.
విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే హారర్ చిత్రమిది. ఈ సినిమాను సరికొత్త కథా కథనాలతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా దర్శకుడు శ్రీధర్ గాదె తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.
నటీనటులు – ఈశ్వర్ రాచి రాజు, నందు, లిఖిత, పూజిత పొన్నాడ, సింధు కాసారం, సురేష్ గురు, రాయల్ శ్రీ, మట్టా శివకుమార్, విహా దీకొండ, సునీత మనోహర్, అమ్మ రామచంద్రయ్య, తదితరులు

# చాక్లెట్ స్టార్ పవన్ హీరోగా ‘పోతిరెడ్డిపల్లి’ మూవీ ప్రారంభం

**మూవీ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, మాజీ వైద్య, ఆరోగ్య శాఖమంత్రిలక్ష్మారెడ్డి, రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య, బాబుమోహన్, తదితరులు.**
**రామానాయుడుస్టూడియోస్‌లోపూజా కార్యక్రమాలతో ప్రారంభోత్సవం**

**హైదరాబాద్:, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 5:** చాక్లెట్ స్టార్ పవన్ హీరోగా, మౌనిక, సిరి హీరోయిన్లు నటిస్తున్న నూతన హారర్ థ్రిల్లర్ చిత్రం‘పోతిరెడ్డిపల్లి’హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఆరాధ్య క్రియేషన్స్ బ్యానర్‌పై జేరమ్ విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశోక్ రోయ్య దర్శకత్వం వహిస్తున్నారు.
అక్టోబర్ 5న ఉదయం 9 గంటలకు నిర్వహించిన ఈ చిత్ర పూజా కార్యక్రమానికి అతిథులుగా మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, సీనియర్ నటుడు బాబుమోహన్ ముఖ్య అతిథులుగా హాజరై చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు సినీ ప్రముఖులు, చిత్ర యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
చిత్రం తొలి షాట్‌కు సీనియర్ నటుడు బాబు మోహన్ హీరో, హీరోయిన్లపై క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు, కొరియోగ్రాఫర్ ‘అమ్మ రాజశేఖర్’ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తెలుగు మూవీ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. దర్శకుడు వి. సముద్ర, ఓయూ శంకర్ గుండేటి ఈ వేడుకలో పాల్గొని చిత్రబృందానికి అభినందనలు తెలిపారు.




ఈ సందర్భంగా హీరో చాక్లెట్ స్టార్ పవన్ మాట్లాడుతూ, కథకు అనుగుణంగా ఆసక్తికరమైన హారర్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోందని తెలిపారు. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా చిత్రాన్ని రూపొందిస్తున్నామని చెప్పారు.
దర్శకుడు అశోక్ రోయ్య మాట్లాడుతూ, “ఇది నా రెండో సినిమా. ఈ చిత్రాన్ని మరింత వైవిధ్యంగా తెరకెక్కించేందుకు ప్రయత్నిస్తున్నాను. సినీ ప్రముఖులు, ప్రేక్షకుల ఆశీర్వాదాలు, ఆదరణ మాకు ఉండాలని కోరుకుంటున్నాను” అన్నారు.
దర్శకుడు అమ్మ రాజశేఖర్, హీరోయిన్ తదితరులు చిత్ర విశేషాలను వెల్లడిస్తూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు.
గ్రామీణ నేపథ్యంలో రుగ్మతలు, మిస్టరీ, హారర్, సస్పెన్స్ అంశాలను మేళవిస్తూ ఈ కథను రూపొందిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది. కథలోని మలుపులు, పాత్రల స్వభావం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేసేలా ఉంటాయని పేర్కొంది.



మరిన్ని వివరాలను త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది.

**చిత్ర వివరాలు**
నటీనటులు: చాక్లెట్ స్టార్ పవన్ (హీరో), మౌనిక, సిరి (హీరోయిన్లు), ఇరుముడి ఫేం సాయి స్వరూప్, సునీతా మనోహర్, ఆనంద్, బలగం రమేష్, సూర్య తేజావత్, రామలింగం, అరుణ్ అఖిల్, శేఖర్, తను, మనీష్, తదితరులు.
బ్యానర్: ఆరాధ్య క్రియేషన్స్
సమర్పణ: త్రిపుర మీడియా, ఆరాధ్య క్రియేషన్స్
నిర్మాత – జేరమ్ విష్ణు
దర్శకత్వం – అశోక్ రోయ్య
సంగీతం –– ర్యాప్ రాక్ షకీల్
ఎడిటింగ్ –– ఉద్ధవ్,
పబ్లిసిటీ డిజైన్స్ –– ఉదయ్ జాల
పీఆర్ఓ – అశోక్ దయ్యాల

# ‘JAILER2’ ట్రైలర్ విడుదల

## ముత్తువేల్ పాండియన్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ రిటర్న్.. మరింత భారీగా, మరింత వైల్డ్‌గా ‘జైలర్ 2’ యాక్షన్ స్పెక్టాకిల్!

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సూపర్‌స్టార్ రజనీకాంత్ ‘జైలర్ 2’ ట్రైలర్ విడుదలైంది. తెలుగులోనూ విడుదలైన ఈ ట్రైలర్ హై-వోల్టేజ్ యాక్షన్, రజనీకాంత్ స్టైల్, కామెడీ, యాటిట్యూడ్‌తో ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తనదైన క్విర్కీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ‘జైలర్’ ప్రపంచాన్ని మరింత పెద్దదిగా, మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.
‘జైలర్’లో ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ఐకానిక్ క్యారెక్టర్ ముత్తువేల్ పాండియన్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ మరోసారి తనదైన స్టైల్, మాస్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో మెప్పించనున్నారు. సీక్వెల్‌లో మరింత పెద్ద సంఘర్షణ, భారీ స్థాయి సవాళ్లు, విస్తృతమైన ప్రపంచాన్ని ట్రైలర్ పరిచయం చేస్తోంది. అదే సమయంలో ‘జైలర్’ను బ్లాక్‌బస్టర్‌గా నిలబెట్టిన హ్యూమర్, మ్యాడ్‌నెస్, ఎంటర్‌టైన్‌మెంట్‌ను కూడా



కొనసాగిస్తూ ‘జైలర్ 2’పై మరింత ఆసక్తిని పెంచుతోంది.
సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో పాటు ఎస్.జె. సూర్య, విద్యా బాలన్, శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, రమ్యకృష్ణ, యోగిబాబు, సూరజ్ వెంజారమూడు, మిర్నా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.
పవర్‌ఫుల్ యాక్షన్, వినోదం, గుర్తుండిపోయే పాత్రలతో ‘జైలర్ 2’ ఒక భారీ ఎంటర్‌టైనింగ్ యాక్షన్ స్పెక్టాకిల్‌గా రూపొందుతోంది.
ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. ఆర్. నిర్మల్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.
తెలుగు రాష్ట్రాల్లో ‘జైలర్ 2’ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. సూపర్‌స్టార్ రజనీకాంత్ అన్‌మ్యాచ్డ్ స్క్రీన్ ప్రెజెన్స్, నెల్సన్ దిలీప్‌కుమార్ ప్రత్యేకమైన ఎంటర్‌టైన్‌మెంట్, ‘జైలర్’ యూనివర్స్‌ను మరింత విస్తరించిన విధానం ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి.
అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్!

# 4 లక్షల లంచం తీసుకుంటూ పట్టుపడ్డ టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్



**హైదరాబాద్, త్రినెట్ న్యూస్, అక్టోబర్ 05:**
నగరంలోని జీహెచ్ఎంసి అధికారుల అవినీతి అక్రమాలపై ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) దాడులు కొనసాగుతున్నాయి.మెహదీపట్నంలోని జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో రూ. 4 లక్షల లంచం తీసుకుంటూ టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సునీత ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. వివరాల్లోకి వెళితే.. భవన నిర్మాణ అనుమతులు, క్లియరెన్స్ వ్యవహారంలో ఒక బాధితుడి నుంచి రూ. 4 లక్షల లంచాన్ని టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సునీత డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు పక్కా ప్లాన్తో ఎంట్రీ ఇచ్చారు.
సోమవారం మెహదీపట్నం జీహెచ్ఎంసీ ఆఫీస్లో సదరు బాధితుడి నుంచి రూ. 4 లక్షలు లంచం డబ్బులు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి సునీతను అదుపులోకి తీసుకున్నారు. లంచం డబ్బులను స్వాధీనం చేసుకున్న అధికారులు, కార్యాలయంలోని ఇతర డాకుమెంట్లు, ఫైళ్లను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సునీత గతంలో కూడా ఇలాంటి అక్రమాలకు పాల్పడిందా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు.


Press Note No. 149 Date: 05.10.2026

TOWN PLANNING SUPERVISOR O/o THE GHMC, GOLKONDA ZONE, CIRCLE-33, MEHDIPATNAM, HYDERABAD IS IN ACB NET

On 05-10-2026, the Accused Officer, Smt. Tulasiram Sunitha, Town Planning Supervisor, O/o The GHMC, Golkonda Zone, Circle No. 33, Mehdipatnam, Hyderabad, was caught red-handed by the ACB officials of City Range-I when she demanded bribe amount of Rs. 8 lakhs and accepted the part payment of Rs. 4 lakhs from the complainant for doing an official favour, i.e. to ignore the Speaking Orders issued by the Deputy Commissioner, GHMC, to allow the complainant to proceed with the building construction, not to cause any further harassment to the complainant, and to extend cooperation in future.

The tainted bribe amount of Rs. 4,00,000/- was recovered from the possession of the Accused Officer (AO). In addition to the bribe amount, an amount of Rs. 2,50,000/- in unaccounted cash was also found in the possession of the AO and the same was recovered and seized. Thus, the AO performed her duty improperly and dishonestly to obtain undue advantage.

Therefore, the AO is being produced before the Hon'ble I Addl. Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER - 1064 (TOLL FREE NUMBER):

In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms: whatsapp (9440446106), facebook (Telangana ACB), X(formerly twitter) (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

P.R.O.
Anti-Corruption Bureau,
Telangana, Hyderabad

## వికాస వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవి, విశ్రాంత విద్యుత్ శాఖ అధికారి డాక్టర్ కాసర్ల రంగారావు గారి పుస్తక పరిచయ సభ వైభవంగా జరిగింది.





**ఖమ్మం , ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 5:**
ఖమ్మం . వికాస వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవి, విశ్రాంత విద్యుత్ శాఖ అధికారి డాక్టర్ కాసర్ల రంగారావు గారి పుస్తక పరిచయ సభ వైభవంగా జరిగింది. ఖమ్మం జిల్లా పరిషత్ హాలు లో జరిగిన ఈ సభలో ప్రముఖ సినీ గీత రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ నంది బహుమతి గ్రహీత తెలుగు విశ్వవిద్యాలయ బంగారు పతక విజేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత శ్రీ సాదనాల వేంకట స్వామి నాయుడు కాసర్ల వారి భాషాంజలి, నానోలు పుస్తకాలను లోతుగా సమీక్షించారు. తెలుగు వెలుగులు పుస్తకాన్ని ప్రముఖ బాల రచయిత. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు, అక్షర శిల్పాలు పుస్తకాన్ని ప్రముఖ కవి ఎన్.తిర్మల్, ఊర్వశి తో సంభాషణలు పుస్తకాన్ని హైకోర్టు అడ్వకేట్ శ్రీ అవధానం రఘుకుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీ ఎన్ తిర్మల్ రాసిన త్రిభాషా కవి హీరాలాల్ మోరియా పై సమగ్రంగా రాసిన గ్రంథాన్ని వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ సాదనాల వేంకట స్వామి నాయుడు ఆవిష్కరించారు. ఈ సభలో ప్రముఖ కవి, వికాస వేదిక కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, అధ్యక్షుడు శ్రీ బుక్కా సత్యనారాయణ, కవయిత్రి యడవల్లి శైలజ, శ్రీ తిరునగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కళాకారుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు గా ఎన్నికైన శ్రీ పాగి వెంకన్న, బొమ్మెర ముత్యం గార్లను ఘనంగా కళాకారులు సత్కరించారు. అనంతరం కవి సమ్మేళనం కమనీయంగా జరిగింది. శ్రీ మలిశెట్టి కృష్ణ మూర్తి అధ్యక్షతన ముప్పై మంది కవులు తమ కవితా గానం చేశారు.

## హెచ్ఐవీపై అవగాహనతోనే నివారణ సాధ్యం
## – కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో రెడ్ రిబ్బన్ క్లబ్ అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:**
హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంచడంతో పాటు వ్యాధి నివారణ, ముందస్తు పరీక్షలు, సామాజిక బాధ్యతపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, రెడ్ రిబ్బన్ క్లబ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కిమ్స్ ఆసుపత్రి సికింద్రాబాద్ 15వ అంతస్తులోని ఆడిటోరియంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీజీఎస్ఏసీఎస్) సహకారంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఎస్ఏసీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. కె. విద్యాసాగర్ మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. తెలంగాణతో పాటు దేశంలో హెచ్ఐవీ పరిస్థితి, గణాంకాలు, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తుగా వ్యాధిని గుర్తించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష, అపోహలను తొలగించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో నర్సింగ్ విద్యార్థులు పీర్ ఎడ్యుకేటర్లుగా కీలక పాత్ర పోషించాలని సూచించారు.
న కిమ్స్ హాస్పిటల్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకడమిక్స్) డా. ఎస్. మణిమాలారావు మాట్లాడుతూ హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సేవలందించేటప్పుడు నర్సింగ్



విద్యార్థులు మానవతా దృక్పథం, వృత్తి నైపుణ్యం, నైతిక విలువలను పాటించాలని సూచించారు. ఆరోగ్య అవగాహన, వ్యాధి నివారణ, కౌన్సెలింగ్, రోగుల హక్కుల పరిరక్షణలో నర్సుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పోస్టర్ ప్రదర్శనలు, స్కిట్, క్విజ్ పోటీల ద్వారా హెచ్ఐవీ నివారణ, అవగాహన, సామాజిక బాధ్యతకు సంబంధించిన ముఖ్య సందేశాలను ప్రజలకు చేరేలా వివరించారు. కార్యక్రమంలో కిమ్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, టీజీఎస్ఏసీఎస్ ప్రతినిధులు, ఎన్ఎస్–ఎస్ వాలంటీర్లు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్‌లో భారత్--యూఏఈ సంయుక్త సైనిక విన్యాసాలు ప్రారంభం
## మౌంటెన్ గార్డియన్--2026లో ఇరు దేశాల సైనికులు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 5, ట్రైనెట్ న్యూస్:**
భారత్--యూఏఈ సంయుక్త సైనిక విన్యాసాలు 'మౌంటెన్ గార్డియన్--2026' సోమవారం ఉత్తరాఖండ్‌లోని చౌబాటియా విదేశీ శిక్షణ కేంద్రంలో ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 5 నుంచి 18 వరకు జరిగే ఈ విన్యాసాల ప్రధాన లక్ష్యం పర్వత ప్రాంతాల్లో యుద్ధతంత్రంపై దృష్టి సారిస్తూ ఇరు దేశాల సైన్యాల మధ్య సమన్వయం, పరస్పర అవగాహన, సహకారాన్ని పెంపొందించడం.
ఈ విన్యాసాల్లో ఇరు దేశాల నుంచి సమాన సంఖ్యలో మొత్తం 92 మంది సైనికులు పాల్గొంటున్నారు. భారత సైన్యానికి చెందిన భైరవ్ బెటాలియన్ సిబ్బంది, యూఏఈ సైన్యానికి చెందిన మౌంటెన్ ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ సిబ్బంది ఇందులో భాగస్వాములయ్యారు. ఇరు సైన్యాల మహిళా అధికారులు, సైనికులు కూడా వివిధ ప్రత్యేక విభాగాల్లో పాల్గొంటున్నారు.
విన్యాసాల్లో భాగంగా సంయుక్త ప్రణాళికలు, వ్యూహాత్మక కసరత్తులు, కాల్పుల సాధన, నిఘా వ్యవస్థల ఏర్పాటు, డ్రోన్ కార్యకలాపాలు, శారీరక దృఢత్వ శిక్షణ, రాక్ క్లైంబింగ్, అడ్డంకుల అధిగమనం, సమగ్ర క్షేత్రస్థాయి విన్యాసాలు నిర్వహించనున్నారు. పర్వత ప్రాంతాల్లోని క్లిష్ట పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికత ఆధారిత కార్యకలాపాలు, యుద్ధతంత్రాలు, విధానాలు, అనుభవాలను కూడా పరస్పరం పంచుకోనున్నారు.
ఈ విన్యాసాలు ఇరు దేశాల సైన్యాలకు వృత్తిపరమైన అనుభవాలను పంచుకోవడానికి, వ్యూహాత్మక నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, కార్యాచరణ విధానాల్లో ఉత్తమ పద్ధతులను తెలుసుకోవడానికి దోహదపడతాయి. భారత్--యూఏఈ సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, రెండు దేశాల మధ్య స్నేహం, విశ్వాస బంధాలను పటిష్ఠం చేయనున్నాయి.

## ప్రతిష్ఠాత్మకమైన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను విజయవంతం చేయాలి
## -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:**
డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ప్రతిష్ఠాత్మకమైన గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ఏర్పాట్లను ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఆయా శాఖలు ఇప్పటివరకు సాధించిన పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన షెడ్యూల్ ప్రకారం అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రముఖ కంపెనీల నుంచి సమ్మిట్‌కు విస్తృత భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. రాష్ట్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న అన్ని ప్రముఖ కంపెనీలకు సమ్మిట్ అడ్వైజరీ బోర్డు లేదా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆదేశించారు.
ప్రముఖ బహుళజాతి కంపెనీల గ్లోబల్ హెడ్‌లను సమ్మిట్‌కు ఆహ్వానించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీల అగ్ర నాయకత్వంతో అనుసంధానం ఏర్పరచి, ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెలలో విదేశాలలో రోడ్‌షోలను నిర్వహించాలని సిఎస్ ఆదేశించారు. ఈ రోడ్‌షోల ద్వారా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలు, వ్యాపార అనుకూల వాతావరణం,



పెట్టుబడులకు అందుబాటులో ఉన్న అవకాశాలను అంతర్జాతీయ పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల ప్రముఖులకు వివరించే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ నెలాఖరున న్యూఢిల్లీలో కూడా రోడ్‌షో నిర్వహించాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.
అన్ని రంగాలకు సంబంధించిన టెండరింగ్ ప్రక్రియను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసినట్లు సమావేశంలో అధికారులు తెలిపారు. అరేనా, ఎగ్జిబిషన్ ఏర్పాట్లతో పాటు మీడియా, ఆతిథ్యం, లాజిస్టిక్స్, ప్రోటోకాల్, ఆహారం, సాంస్కృతిక కార్యక్రమాలు, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు కూడా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయ సలహాదారు, ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు నవీన్ మిట్టల్, వాణీ ప్రసాద్, ముఖ్య కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, సీఈఓ సెర్ప్ దివ్య, స్పెషల్ సీఐపీఆర్ ముకుంద రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పనులను వేగవంతం చేయాలి

**ఫ్యూచర్ సిటీలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటుకు ప్రత్యేక విధానం రూపొందించాలి.**
**-సీఎస్ సంజయ్ జాజు సమీక్ష**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 5:**
ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం, విద్యా మౌలిక వసతుల అభివృద్ధి, ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 2027 నాటికి 67 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను దశలవారీగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిసెంబర్ 2027 నాటికి 67 పాఠశాలలను పూర్తి చేయడంతో పాటు, జూన్ 2028 నాటికి ఈ సంఖ్యను 87కు పెంచేలా పనులను వేగవంతం చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి పాఠశాలను సుమారు 26 ఎకరాల విస్తీర్ణంలో అన్ని ఆధునిక సదుపాయాలతో నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరమైన క్రీడా మైదానాలు, వసతి గృహాలు, సిబ్బంది క్వార్టర్లు, ఆధునిక వంటశాలలు, డిజిటల్ తరగతి గదులు



తదితర మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశిత గడువుల్లో నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు ఒకే క్యాంపస్ లో ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టారు. దేశంలో ఆదర్శవంతంగా ఉండే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు చేస్తున్నారు.
ఫ్యూచర్ సిటీలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు తెలంగాణ రాష్ట్రంను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా ఫ్యూచర్ సిటీలో ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. లండన్ యూనివర్సిటీ వంటి ప్రముఖ అంతర్జాతీయ విద్యా సంస్థలను తెలంగాణకు ఆకర్షించేలా సమగ్ర విధానాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు లండన్ విశ్వవిద్యాలయం, బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో పాటు మరో 4 అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఫ్యూచర్ సిటీలో తమ బ్రాంచీలు ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసాయని అధికారులు పేర్కొన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలను ఆహ్వానించడం, క్యాంపస్‌ల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, పెట్టుబడులు, అనుమతులు, విద్యా కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలను ఈ విధానంలో పొందుపరచాలని అన్నారు. తెలంగాణలో ప్రపంచస్థాయి విద్యా అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సీఎస్ పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రతిపాదిత అంతర్జాతీయ విద్యా సంస్థల ఏర్పాటుకు సంబంధించి ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలతో సంప్రదింపులు జరిపి, గ్లోబల్ సమ్మిట్ సమయానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేశ్ రంజన్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా, రాహుల్ బొజ్జ, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## చింతన్ శివిర్‌లో నితిన్ గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక భేటీ
## తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి – మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

**గుజరాత్(ఏక్తానగర్), ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 05:**
గుజరాత్ రాష్ట్రం నర్మదజిల్లాలోని ఏక్తానగర్ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న చింతన్ శివిర్--2026 రెండు రోజుల కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అట్టహాసంగా ప్రారంభించారు. మొదటి రోజు సమావేశంలో పలు రోడ్ కనెక్టివిటీ ప్రాజెక్టుల్లో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం వంటి వివిధ అంశాలపై జరిగిన చర్చ అనంతరం..కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి కోమటి రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు, కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, నిధుల మంజూరీలు, జాతీయ రహదారుల అభివృద్ధి అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్ ఇన్ఫ్రా పై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి వివరించారు. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి, సేతు బంధన్, సీఆర్ఐఎఫ్ పనులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి సహకారం అందించాలని నితిన్ గడ్కరీని కోరారు.

**ఎల్బీనగర్--హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్**
హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మీ. మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోరారు. ఇప్పటికే ఎన్‌హెచ్-65లో ఎల్బీనగర్--మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్లతో సహా ఆరు(6o2) లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని తెలిపారు.ఎక్కువగా నిర్మాణాలు ఉన్న ప్రాంతాల్లో ఆర్ఈ వాల్‌కు బదులుగా వయాడక్ట్ విధానంలో నిర్మాణం చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వివరించారు. మియాపూర్--ఎల్బీనగర్ మెట్రో రైలు కారిడార్‌ను రెండో దశలో హయత్‌నగర్ వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, మెట్రోతో సమన్వయం ఉండేలా డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు 2026--27 వార్షిక ప్రణాళికలో చోటు కల్పించి మంజూరు చేయాలని కోరారు.

**పార్వతమాల కింద 5 రోప్‌వే ప్రాజెక్టులు**
తెలంగాణలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు పార్వతమాల పథకం కింద రూ.1,230 కోట్ల అంచనా వ్యయంతో ఐదు రోప్‌వే ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, నల్గొండ హనుమాన్ హిల్, నాగార్జునసాగర్--నాగార్జునకొండ, పెద్దపల్లి జిల్లా మంథని రామగిరి కోట, నిజామాబాద్ కిల్లా రామాలయం ప్రాంతాల్లో ఈ రోప్‌వేలను ప్రతిపాదించినట్లు



తెలిపారు. ఇవి భక్తులు, పర్యాటకులు, స్థానిక ప్రయాణికులకు సౌకర్యం కల్పించడంతో పాటు పర్యావరణహిత రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి దోహదపడతాయని వివరించారు.

**మూడు కీలక ఆర్‌ఓబీ/ ఆర్యూబీలకు మంజూరు**
2026--27 ఆర్థిక సంవత్సరానికి సేతు బంధన్ పథకం కింద మూడు కీలక ఆర్‌ఓబీ/ ఆర్యూబీ ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వాలని మంత్రి కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం బైపాస్ వద్ద నాలుగు లేన్ల ఆర్‌ఓబీ/ ఆర్యూబీ పెద్దపల్లి జిల్లాలో సుల్తానాబాద్ వద్ద రెండు లేన్ల
ఆర్‌ఓబీ నల్గొండ జిల్లాలో పగిడిపల్లి--నడికుడి రైల్వే సెక్షన్‌లో నాలుగు లేన్ల
ఆర్‌ఓబీ నిర్మాణ ప్రతిపాదనలను కేంద్రం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

**ఎన్ హెచ్- 65 ఆరు లేన్ల విస్తరణకు వేగంగా ఆమోదాలు**
తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే హైదరాబాద్--విజయవాడ--మచిలీపట్నం ఎన్ హెచ్-65ను ఆరు(6o2) లేన్లుగా విస్తరించే ప్రాజెక్టును వేగవంతం చేయాలని మంత్రి కోమటి రెడ్డి,నితిన్ గడ్కరీని కోరారు. ప్రస్తుతం ఈ రహదారిపై ట్రాఫిక్ 1.20 లక్షలకు పైగా పీసీయూఎస్
కు చేరిందని, అనేక ప్రమాదకర ప్రాంతాలు, బ్లాక్‌స్పాట్లు ఉన్నాయని తెలిపారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా రహదారిని విస్తరించడంతో పాటు రోడ్డు భద్రతను మెరుగుపరచడం అత్యవసరమని చెప్పారు.
ఈ ప్రాజెక్టుకు అలైన్‌మెంట్ ఆమోదం, ప్యాట్స్, పీపీఏసీ
,ఆమోదాలు ఇప్పటికే లభించాయని, సీసీఈఏ ఆమోదం కోసం సిఫారసు చేసిన నేపథ్యంలో త్వరగా తుది ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఎన్ హెచ్-765పై ఎలివేటెడ్ కారిడార్**
హైదరాబాద్--శ్రీశైలం ఎన్ హెచ్-765లో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి మంజూరు ఇవ్వాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అటవీ ప్రాంతంలో రహదారి విస్తరణకు ఎదురవుతున్న సమస్యలకు ఎలివేటెడ్ కారిడార్ పరిష్కారంగా నిలుస్తుందని, శ్రీశైలం వెళ్లే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంతో పాటు నల్లమల అటవీ ప్రాంత పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఇది దోహదపడుతుందని వివరించారు.

**సీఆర్ఐఎఫ్ కింద 33 పనులకు రూ.1,227.75 కోట్ల మంజూరు కోరిన మంత్రి**
2026--27 ఆర్థిక సంవత్సరానికి (సీఆర్ఐఎఫ్) పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. మొత్తం 511.68 కి.మీ. పొడవుతో చేపట్టనున్న ఈ పనులకు రూ.1,227.75 కోట్ల అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. గౌరవ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన ఈ పనులు రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి



ఎంతో కీలకమని, వీటిని పరిశీలించి 2026--27 సీఆర్ఐఎఫ్ పథకం కింద మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.

**ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి ఆర్థిక, కేబినెట్ ఆమోదం కోరిన మంత్రి**
హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డులోని ఉత్తర భాగానికి ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదం త్వరగా ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. సంగారెడ్డి--నర్సాపూర్--తూప్రాన్--గజ్వేల్--జగదేవ్‌పూర్--భువనగిరి--చౌటుప్పల్ మార్గంలో 161.518 కి.మీ. మేర నిర్మించనున్న ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.
అదే సమయంలో హైదరాబాద్ చుట్టూ పూర్తి రింగ్‌ను ఏర్పాటు చేసేందుకు ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని కూడా ఉత్తర భాగంతో సమానంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామిక పార్కులు, రేడియల్ రోడ్లు తదితర భవిష్యత్ మౌలిక వసతులకు దక్షిణ ఆర్ఆర్ఆర్ కీలకంగా మారుతుందని వివరించారు.

**హైదరాబాద్--అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య భవిష్యత్ కనెక్టివిటీని మరింత బలోపేతం చేసే హైదరాబాద్--అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సంబంధించి డీపీఆర్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని మంత్రి కోరారు.
ఈ ఎక్స్‌ప్రెస్‌వేను తెలంగాణలోని డ్రైపోర్టుతో అనుసంధానం చేయడం ద్వారా సరుకు రవాణా సులభతరం అవుతుందని, ఆర్థిక కార్యకలాపాలు, పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. బందర్ పోర్టుకు స్పర్ కనెక్టివిటీ కల్పించే అవకాశం కూడా ఉందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్టులన్నింటినీ సానుకూలంగా పరిశీలించి, కేంద్ర స్థాయిలో అవసరమైన అనుమతులు, నిధుల మంజూరీలు, కేబినెట్ ఆమోదాలను త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రానికి సహకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. మంత్రి రాష్ట్ర ప్రాజెక్టుల కోసం చేసిన విజ్ఞప్తుల పట్ల నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు.
మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,చీఫ్ ఇంజనీర్లు బి.వి రావు, ధర్మారెడ్డి, వసంత్ నాయక్ పలువురు అధికారులు ఉన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



మంగళవారం , అక్టోబర్,06, 2026
www.trinetnews.com


## ఘనంగా “ఓ తల్లి తీర్పు” కథా సంపుటి ఆవిష్కరణ .

హైదరాబాద్,

ప్రగతి కల్చరల్ అసోసియేషన్, అక్షర కుసుమాలు ఆధ్వర్యంలో శ్రీమతి తాడి మేటి శ్రీ దేవి రచించిన ఓ తల్లి తీర్పు కథా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ సినీ గీత రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ నంది, ఉగాది పురస్కారాల గ్రహీత శ్రీ సాదనాల వేంకట స్వామి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సభ ప్రగతి నగర్ సుందరయ్య భవన్ లో ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సంపుటిని తాడిమేటి ఆరోమేటిక్స్ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ తాడిమేటి మధు చక్రపాణి రావు ఆవిష్కరించారు. ఈ కథా సంపుటి నుండి కవయిత్రి శ్రీమతి వనజా బలుసాని, డాక్టర్ టి. శ్రీ లక్ష్మి సమీక్షించారు. ప్రముఖ కథా రచయిత శ్రీ పాలకోడేటి సత్యనారాయణ, సాహితీ వేత్తలు శ్రీ చాగంటి



ప్రసాద్, పెమ్మరాజు విజయ రామచంద్ర, సిహెచ్. మల్లయాచారి, చాగంటి రమాదేవి, సత్యవీణ మొంద్రేటి తదితరులు పాల్గొన్నారు. ముందుగా కవి సమ్మేళనం జరిగింది.

## ఏఎన్నార్ 102వ జయంతి సందర్భంగా ‘సువర్ణ రాగ మాలికలు’

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 5:**
దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, నటసామ్రాట్ డా. అక్కినేని నాగేశ్వరరావు 102వ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 5న ‘సువర్ణ రాగ మాలికలు’ సంగీత కార్యక్రమం నిర్వహించారు. ‘మధుర భావాల సుమమాల... మనసులో పూచే ఈ వేళ’ అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎన్నార్ నటించిన చిత్రాల మధుర గీతాలను ఆలపించారు.




వీణాపాణి కళావిలయం, మాగ్నిఫిసెంట్ మ్యూజిక్ ఆధ్వర్యంలో డా. జి.ఎం. శ్రీదేవి సమర్పణగా ఈ కార్యక్రమం జరిగింది. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ గుండవరపు హనుమంతరావు కళావేదికలో సాయంత్రం 4.30 నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం కొనసాగింది. ప్రేక్షకులకు ఏఎన్నార్ చిత్రాల మధుర గీతాలను మరోసారి ఆస్వాదించే అవకాశం కల్పించారు.

## ఘనంగా శ్రీ ఎస్ ఆర్ మ్యూజికల్స్ ద్వితీయ వార్షికోత్సవం




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 5 :**
శ్రీ ఎస్ ఆర్ మ్యూజికల్స్ ద్వితీయ వార్షికోత్సవం, గాయని పి. రమాదేవి జన్మదిన వేడుకలు అక్టోబర్ 5న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ‘అమ్మో... ఒక మనసుకు నేడే పుట్టిన రోజు’ శీర్షికతో తెలుగు, హిందీ సినీ గీతాల కార్యక్రమం ఏర్పాటు చేశారు.
చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ మారుతి కళావేదికలో మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమంలో పలువురు గాయనీగాయకులు సినీ గీతాలను ఆలపించారు. సంగీతాభిమానులు కార్యక్రమాన్ని ఆస్వాదించారు.

## మిస్ ఎర్త్ ఫైర్ ఇండియా 2026 లాస్యాంజలికి ఆత్మీయ సత్కారం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్:**
‘మిస్ ఎర్త్ ఫైర్ ఇండియా 2026’గా ఎంపికై కిరీటాన్ని అందుకున్న కుమారి లాస్యాంజలి సంబరాజాను అభినందిస్తూ అక్టోబర్ 5న ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. అభినందన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లాస్యాంజలిని ఘనంగా సత్కరించి, ఆమె విజయాన్ని అభినందించారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో సాయంత్రం 5.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం ముఖ్య అతిథిగా, నటుడు, దర్శకుడు, నిర్మాత ప్రదీప్ పాల్గొన్నారు. గౌరవ అతిథిగా డా. వై. రమాప్రభ హాజరయ్యారు.
యువత తమ ప్రతిభను గుర్తించి కృషి చేస్తే వివిధ రంగాల్లో ఉన్నత విజయాలు సాధించవచ్చని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. లాస్యాంజలి సాధించిన విజయాన్ని అభినందిస్తూ, ఆమె మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.








## భారతదేశంలో తొలిసారిగా బ్రిక్స్ థియేటర్ ఫెస్టివల్

## 9 దేశాల కళాకారులకు న్యూఢిల్లీలో వేదిక




**న్యూఢిల్లీ: అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)**
భారతదేశం ఆధ్వర్యంలో బ్రిక్స్ థియేటర్ ఫెస్టివల్--2026ను అక్టోబర్ 12 నుంచి 14 వరకు న్యూఢిల్లీలో నిర్వహించనున్నారు. భారత బ్రిక్స్ అధ్యక్షతలో భాగంగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. “హhared Stories, Shared Futures” అనే ఇతివృత్తంతో జరిగే ఈ కార్యక్రమంలో తొమ్మిది బ్రిక్స్ సభ్య, భాగస్వామ్య దేశాలకు చెందిన 100 మందికి పైగా రంగస్థల కళాకారులు, పరిశోధకులు, విద్యార్థులు, సాంస్కృతిక ప్రతినిధులు పాల్గొననున్నారు.నాటక ప్రదర్శనలతో పాటు వివిధ దేశాల రంగస్థల సంప్రదాయాలు, కళా ఆలోచనలు, సాంస్కృతిక అనుభవాలను పరస్పరం పంచుకునే అవకాశం కల్పించనున్నారు. కళల ద్వారా దేశాల మధ్య ప్రజల సంబంధాలను మరింత బలోపేతం చేయడం ఈ ఉత్సవం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు







## పురాణ కిల్లాలో భారతీయ నృత్య వైభవం



**న్యూఢిల్లీ: అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)**
చారిత్రక పురాణ కిల్లా వేదికగా ‘ఇంద్రప్రస్థ నృత్య మహోత్సవ్’ ఘనంగా జరిగింది. అక్టోబర్ 2 నుంచి



4 వరకు జరిగిన ఈ మూడు రోజుల ఉత్సవంలో భారత్‌తో పాటు విదేశాల నుంచి వచ్చిన 150 మందికి పైగా కళాకారులు వివిధ శాస్త్రీయ నృత్య రూపాలను ప్రదర్శించారు. చరిత్ర, సంప్రదాయం,



ఆధునికతను కలిపిన ఈ కార్యక్రమం ద్వారా యువతకు భారతీయ శాస్త్రీయ నృత్యాలపై ఆసక్తి పెంచే ప్రయత్నం జరిగింది.


## పురాణ కిల్లాలో భారతీయ నృత్య వైభవం





**న్యూఢిల్లీ: అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)**
చారిత్రక పురాణ కిల్లా వేదికగా ‘ఇంద్రప్రస్థ నృత్య మహోత్సవ్’ ఘనంగా జరిగింది. అక్టోబర్ 2 నుంచి





4 వరకు జరిగిన ఈ మూడు రోజుల ఉత్సవంలో భారత్‌తో పాటు విదేశాల నుంచి వచ్చిన 150 మందికి పైగా కళాకారులు వివిధ శాస్త్రీయ నృత్య రూపాలను ప్రదర్శించారు. చరిత్ర, సంప్రదాయం,





ఆధునికతను కలిపిన ఈ కార్యక్రమం ద్వారా యువతకు భారతీయ శాస్త్రీయ నృత్యాలపై ఆసక్తి పెంచే ప్రయత్నం జరిగింది.












## పీఎం మెమెంటోస్‌లో బెంగాల్ కళా వైభవం



**న్యూఢిల్లీ: అక్టోబర్ 05 (ట్రైనెట్ న్యూస్)**
పీఎం మెమెంటోస్ ఈ-వేలం 2026లో పశ్చిమ బెంగాల్ సాంస్కృతిక వారసత్వానికి ప్రత్యేక స్థానం లభించింది. మొత్తం 109 మెమెంటోస్లో దుర్గాపూజ సంప్రదాయాలు, శోలాపిత్ కళ, డోక్రా కళాకృతులు, బంకురా కళ, టెర్రకోటా కళ, జానపద కళారూపాలు, వారసత్వ ప్రదేశాలకు సంబంధించిన కళాఖండాలు ఉన్నాయి.










Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136